శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
అమరావతి, సంపుటి : 01, సంచిక : 154, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 10 - ఆగష్టు - 2024

# లోక్ సభలో బ్యాంకింగ్ చట్టాలు(సవరణ) బిల్లు 2024



బ్యాంకింగ్ చట్టాలు(సవరణ) బిల్లు 2024ను లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు

దీనిని గత శుక్రవారం కేంద్ర కేబినెట్ ఆమోదించింది

ప్రతిపక్షాలు వాదించాక, ఇప్పుడు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు

# రూ.500 కే గ్యాస్ సిలిండర్.. రేవంత్ సర్కార్ శుభవార్త

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు. అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొ క్కటిగా అమలు చేసుకుంటూ వస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగం గా రూ.500 కే గ్యాస్ సిలిండర్ అంది స్తున్నారు. రేషన్ కార్డులు మిగతా..2లో






# విద్యాసంస్థల్లో హిజాబ్‌లు ధరించొచ్చు.. సుప్రీం సంచలన తీర్పు

ఢిల్లీ: కళాశాల క్యాంపస్‌లలో విద్యార్థులు హిజాబ్‌లు ధరించడాన్ని నిషేధిస్తూ ముంబయికి చెందిన ఓ ప్రైవేట్ కాలేజీ ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. హిజాబ్‌పై నిషేధం విధిస్తే మహిళా సాధికారత ఎలా సాధ్యపడుతుందని కళాశాల యాజమాన్యాన్ని కోర్టు ప్రశ్నిం చింది. హిజాబ్ ధరించేందుకు ముస్లిం విద్యార్థినులకు అను మతించింది. ఈ కేసుపై గతంలో బాంబే మిగతా..2లో



# 11000 అంగన్‌వాడీల ఉద్యోగాలకు నోటిపికేషన్..

హైదరాబాద్ : అలాగే తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఫర్నిచర్, ఇతర సామగ్రిని సమకూర్చాం అన్నారు. తెలంగాణలో 11000 అంగన్‌వాడీ పోస్టుల ఖాళీలను గుర్తించామన్నారు.

ఈ పోస్టులన్నీ ఒకేసారిగా..

ఈ పోస్టులన్నీ ఒకేసారి భర్తీ చేస్తాం అన్నారు. ఈ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ అతి త్వరలోనే విడుదల చేస్తామన్నారు.



# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన, ఆ ఇద్దరిదే బాధ్యత - జగన్..!!

## పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బారాయుడిని చంపేశారు

- నంద్యాల జిల్లాలో వైసీపీ కార్యకర్త హత్య
- కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- ఏజెంటుగా కూర్చున్నందుకు చంపేశారని ఆగ్రహం
- పోలీసుల సమక్షంలోనే హత్యాకాండ జరిగిందని ఆరోపణ
- చంద్రబాబు, లోకేశ్ లను కూడా ముద్దాయిలుగా చేర్చాలని డిమాండ్
- మాజీ ముఖ్యమంత్రి జగన్ టీడీపీ ప్రభుత్వానికి మరోసారి హెచ్చరిక చేసారు.




అమరావతి: నంద్యాల జిల్లా సీతా రామాపురంలో హత్యకు గురైన వైసీపీ కార్యకర్త పెద్దసుబ్బారాయుడు కుటుంబాన్ని మాజీ సీఎం జగన్ శుక్రవారం మధ్యాహ్నం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బా రాయుడిని చంపేశారని వెల్లడి మిగతా..2లో



వివరాలు 2లో..

# ప్రభుత్వంలో నాగబాబుకు కీలక పదవి ఖరారు..!!

- జనసేన పార్టీ గెలుపు కోసం నాగబాబు ఎన్నికల్లో పని చేసారు
- పదవి పైన చంద్రబాబు -పవన్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది
- నాగబాబుకు కొత్త ప్రభుత్వంలో ప్రాధాన్యత దక్కనుంది



అమరావతి :మెగా బ్రదర్ నాగబాబుకు కీలక పదవి దక్కనుంది. జనసేన పార్టీ గెలుపు కోసం నాగబాబు ఎన్నికల్లో

## వక్ఫ్ బిల్లుపై జేపీసీ ఏర్పాటు - తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు..!!




వక్ఫ్ బిల్లు పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు

21 మంది లోక్ సభ..10 మంది రాజ్యసభ సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటు

మత స్వేచ్ఛకు విఘాతంగా ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ధ్వజమెత్తాయి

ఢిల్లీ: వక్ఫ్ బిల్లు పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు అయింది. 21 మంది లోక్ సభ..10 మంది రాజ్యసభ సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటు చేసారు. వక్ఫ్ బిల్లు పైన

# కేజ్రీవాల్, కవితకు కూడా బెయిల్ లభిస్తుంది: కేటీఆర్

కవితకు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడి

జైల్లో ఉన్న కవిత 11 కిలోలు తగ్గారన్న కేటీఆర్

ఛార్జిషీట్ దాఖలు చేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏమిటని ప్రశ్న



హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్, కవితకు కూడా బెయిల్ లభిస్తుందని భావిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కవితకు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. త్వరలో తన సోదరికి బెయిల్ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జైల్లో ఉన్న కవిత 11 కిలోలు బరువు తగ్గినట్లు చెప్పారు. ఢిల్లీ మద్యం కేసులో ఛార్జిషీట్ దాఖలు చేశాక ఇంకా జైల్లో ఉంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ కేసులో మనీశ్ సిసోడియాకు ఇప్పటికే

## పెండింగ్ నిధులు విడుదల చేయండి.. కేంద్రమంత్రులకు నాదెండ్ల విజ్ఞప్తి



- సీఎం చంద్రబాబు ఆదేశాలతో ప్రహ్లాద్ జోషీని కలిసిన ఏపీ మినిస్టర్
- రాష్ట్రంలోని పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేత
- కందిపప్పు కొరత, దీపం కనెక్షన్ల గురించి కేంద్ర మంత్రులతో చర్చ

# "వారధి".. పవన్ మాత్రమేనా, మోడీని కూడా ఫిక్స్ చేసిన చంద్రబాబు!!

- ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచన
- బీజేపీ కేంద్ర కార్యాలయంలో ప్రతి నెల అందుబాటులో బీజేపీ నేతలు
- చంద్రబాబు బాటలో పవన్ కళ్యాణ్ కూడా జనసేన ఎమ్మెల్యేలు, మంత్రులకు షిఫ్ట్ లు
- ప్రజా సమస్యల పైన వినతులను స్వీకరించి వాటి పరిష్కారం కోసం " వారధి " కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది



ప్రధాని నరేంద్ర మోడీ ఎప్పుడు చెప్పే విధంగా జనతా జనార్దన్ అంటే ప్రజలే దేవుళ్లు అనే మాటను నిజం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా వారధి నిర్వహిస్తామన్నారు లంకా దినకర్

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు బాటలో ఇప్పుడు ఏపీ బీజేపీ కూడా నడుస్తుంది. సీఎం చంద్రబాబు పార్టీ కార్యాలయంలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు డ్యూటీలు వేసి పార్టీ కార్యాలయంలో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఇక చంద్రబాబు బాటలో పవన్ కళ్యాణ్ కూడా జనసేన మిగతా..2లో

## ఎన్నికలు ప్రకటించగానే బంగ్లాదేశ్‌కు షేక్ హసీనా!..



మధ్యంతర ప్రభుత్వం ఎన్నికల నిర్ణయం తీసుకుంటే షేక్ హసీనా తిరిగి వెళ్తారన్న సాజీబ్ జాయ్

ఎన్నికల్లో అవామీ లీగ్ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని వ్యాఖ్య

అవసరమైతే తాను కూడా రాజకీయాల్లోకి వస్తానని వెల్లడి

ఢిల్లీ: బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కొడుకు సాజీబ్ వాజెద్ జాయ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గురువారం కొత్తగా ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం దేశంలో ఎన్నికలు మిగతా..2లో

## పవన్ విజ్ఞప్తితో ఏపీకి నిధులిచ్చిన మోడీ!!



ఢిల్లీ: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటూ అవసరం మేరకు కేంద్ర సహకారం కూడా తీసుకుంటున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ కూలీలకు శుభవార్త చెప్పిన విషయం తెలిసిందే. ఉపాధి హామీ కూలీల కోసం పవన్ కళ్యాణ్ శుభవార్తలు కేంద్రానికి ఉపాధి హామీ కూలీల కోసం పంపిన ప్రతిపాదనలకు ఆమోదం లభించిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన మేరకు 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గానూ లేబర్ బడ్జెట్ ను 21.50 కోట్ల పనిదినాలకు పెంచడానికి కేంద్రం అంగీకరించిందన్నారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు మంజూరు చేసిన కేంద్రం ఇక తాజాగా మరో శుభవార్త చెప్పారు పవన్ కళ్యాణ్. మిగతా..2లో

# లోక్ సభలో బ్యాంకింగ్ చట్టాలు(సవరణ) బిల్లు 2024

న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకింగ్ చట్టాలు(సవరణ) బిల్లు 2024ను లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లును నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ 2024 ప్రసంగంలో ప్రకటించారు. దీనిని గత శుక్రవారం కేంద్ర కేబినెట్ ఆమోదించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1934, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1955, బ్యాంకింగ్ కంపెనీల (స్వాధీనం మరియు బదిలీలు) చట్టం 1970 , బ్యాంకింగ్ కంపెనీల (సముపార్జన ,అండర్‌టేకింగ్‌ల బదిలీ) చట్టం 1980 లను ఈ బిల్లు సవరించే ప్రతిపాదనలు చేసింది. ఇదిలావుండగా వినేశ్ ఫొగట్‌పై అనర్హత వేటుకు సంబంధించి కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవియా చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో వాయిదా తీర్మానం దాఖలు చేసింది. ఆగస్ట్ 8న బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం వక్ఫ్ చట్టం 1995ను సవరించడానికి వక్ఫ్ (సవరణ) బిల్లు 2024ను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సవరణపై తీవ్ర చర్చ జరిగిన తర్వాత , ప్రతిపాదిత మార్పులు 'వివక్షత కూడుకున్నవని' ప్రతిపక్షాలు వాదించాక, ఇప్పుడు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు చేశారు.

## రూ.500 కే గ్యాస్ సిలిండర్.. రేవంత్ సర్కార్ శుభవార్త

మొదటి పేజి తరువాయి

అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు. రేషన్ కార్డులు ఉన్నవారే ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా 39 లక్షల కుటుంబాలను అర్హులుగా గుర్తించారు. సరైన వివరాలను నమోదు చేయనివారిని అనర్హులుగా నిర్ణయించారు. వివరాలు సరిచేసినవారికి కూడా ప్రజలు గ్యాస్ సిలిండర్ కు సంబంధించిన యునిక్ ఐడీ ఇవ్వవకపోవడంవల్ల రాయితీని పొందలేకపోతున్నారు. అయితే సరైన వివరాలను ఇవ్వనివారు ప్రజాపాలన కేంద్రాల్లో తిరిగి వివరాలు అందిస్తే వారిని అర్హులుగా నిర్ణయించనుంది. ఇలాంటివారు 4.60 లక్షల మంది ఉండగా, వారంతా వివరాలను తిరిగి సమర్పించారు. ప్రస్తుతం వీరికి కూడా రూ.500కే సిలిండర్ అందుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 44.10 లక్షల కుటుంబాలకు రాయితీ సిలిండర్లు అందుతున్నాయి. అంతేకాకుండా ప్రభుత్వం మరో నిర్ణయం కూడా తీసుకుంది. రాయితీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో వేయాలంటే కనీసం నాలుగు రోజుల సమయం పడుతోంది. అయితే రెండురోజుల్లోగా వీరి ఖాతాల్లో సొమ్ము జమ చేయాలనే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారు. అధికారులకు ఆదేశాలు కూడా జారీచేశారు. కేంద్ర మంత్రికి వివరాలందజేసిన కమిషనర్ తో ఏ తాము తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరీని కలిసి తెలియజేశారు. తమ రాష్ట్రం చెల్లించే రాయితీ సొమ్మును వినియోగదారుల ఖాతాల్లో రెండురోజుల్లోపల జమచేయాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టడంలో ఆరు గ్యారంటీలు కీలక పాత్ర పోషించాయి. ప్రతి నెలా మహిళలకు రూ.2వేల ఆర్థిక సాయం, రూ.500 సిలిండర్, రైతు భరోసా కింద రూ.15వేలు, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, నెలకు రూ.4వేల చొప్పున చేయూత పింఛన్లు ఆ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టాయి.

## విద్యాసంస్థల్లో హిజాబ్‌లు ధరించొచ్చు.. సుప్రీం సంచలన తీర్పు

మొదటి పేజి తరువాయి

హిజాబ్‌పై నిషేధం విధిస్తే మహిళా సాధికారత ఎలా సాధ్యపడుతుందని కళాశాల యాజమాన్యాన్ని కోర్టు ప్రశ్నించింది. హిజాబ్ ధరించేందుకు ముస్లిం విద్యార్థినులకు అనుమతించింది. ఈ కేసుపై గతంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కూడా సుప్రీం స్టే విధించింది. కళాశాల యాజమాన్యం తీరుపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఏం ధరించాలేనేది మీరెలా నిర్ణయిస్తారు..

ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విద్యార్థినులు ఏం ధరించాలో కాలేజీలు నిర్ణయిస్తే మహిళా సాధికారికత మాటేంటని ప్రశ్నించింది. కళాశాలలో అందరూ సమానమని, మతాల ప్రదర్శనకు అది వేదిక కాకూడదనే ఉద్దేశంతోనే తాము హిజాబ్‌ని నిషేధించామని.. చెంబూరు(ముంబయి) కళాశాల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. పేర్లల్లో కూడా మతం ఉంటుందని.. మరి దాన్ని ఎలా తొలగిస్తారని కళాశాల యాజమాన్యాన్ని తిరిగి ప్రశ్నించింది. "అమ్మాయిలు ఏం ధరించాలనేది వారి వ్యక్తిగత నిర్ణయం. దేశంలో అనేక మతాల ప్రజలు నివసిస్తున్న విషయం కళాశాల యాజమాన్యానికి తెలియదా? స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లకుపైనే అవుతున్నా.. ఇప్పటికీ ఇలాంటి అంశాలపై చర్చ రావడం దురదృష్టకరం. మేం ఇచ్చిన ఉత్తర్వులను దుర్వినియోగం చేయకూడదు" అని కోర్టు తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. కాలేజ్‌లో హిజాబ్ నిషేధంపై పలువురు విద్యార్థినులు సుప్రీం తలుపుతట్టగా.. తాజాగా ధర్మాసనం తీర్పు వెలువరించింది. ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులను ఎవరూ దుర్వినియోగం చేయరాదని అలాంటిదేమైనా జరిగితే తమని ఆశ్రయించవచ్చని.. విద్యా సంఘాలకు సూచించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం 'ఎన్‌జీ ఆచార్య అండ్ డీకే మరాఠే కాలేజీ'ని నిర్వహిస్తున్న చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీకి నోటీసులు జారీ చేసింది. నవంబర్ 18లోగా ఈ అంశంపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

## ఎన్నికలు ప్రకటించగానే బంగ్లాదేశ్‌కు షేక్ హసీనా!..

మొదటి పేజి తరువాయి

గురువారం కొత్తగా ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం దేశంలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయిస్తే షేక్ హసీనా తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్తారని అన్నారు. "ప్రస్తుతానికి ఆమె భారత్‌లో ఉన్నారు. ఎన్నికలు నిర్వహించాలని మధ్యంతర ప్రభుత్వం నిర్ణయిస్తే తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్తారు. ఎన్నికలలో అవామీ లీగ్ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. మేము గెలవొచ్చు కూడా" అన్నారు. అమెరికాలో నివసించే సాజీబ్ వాజెద్ జాయ్ 'టైమ్స్ ఆఫ్ ఇండియా'తో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే తాను కూడా రాజకీయాల్లోకి వస్తానని అన్నారు. కాగా రిజర్వేషన్ల అంశంపై బంగ్లాదేశ్ అట్టుడికిన విషయం తెలిసిందే. వారంరోజుల పాటు కొనసాగిన నిరసనలు తీవ్ర హింసకు దారితీశాయి. దేశవ్యాప్తంగా సుమారు 300 మందికి పైగా మరణించారు. వేలాది మంది గాయపడ్డారు. దీంతో ప్రధానమంత్రి పదవికి ఆమె రాజీనామా చేశారు. సోమవారం భారత్‌కు వచ్చి ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. న్యూఢిల్లీలోని ఓ సురక్షిత నివాసంలో షేక్ హసీనా తలదాచుకుంటున్నారని తెలుస్తోంది. బ్రిటన్‌లో ఆశ్రయం పొందాలని ఆమె యోచిస్తున్నట్లు భారతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అయితే బ్రిటన్ హోంశాఖ దీనిపై క్లారిటీ ఇవ్వలేదు. ఇదిలావుంచితే బ్రిటన్ విదేశాంగ మంత్రితో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గురువారం మాట్లాడారు. బంగ్లాదేశ్ పరిస్థితి గురించి వివరించారు. కానీ ఏయే అంశాలపై మాట్లాడారనే విషయాలను మాత్రం బహిర్గతం చేయలేదు. ఇదిలావుంచితే.. నోబెల్ శాంతి అవార్డ్ గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్‌లో గురువారం మధ్యంతర ప్రభుత్వం ఏర్పడింది. ఆయన ప్రమాణస్వీకారం చేశారు. దేశంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## పవన్ విజ్ఞప్తితో ఏపీకి నిధులిచ్చిన మోడీ!!

మొదటి పేజి తరువాయి



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటూ అవసరం మేరకు కేంద్ర సహకారం కూడా తీసుకుంటున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ కూలీలకు శుభవార్త చెప్పిన విషయం తెలిసిందే. ఉపాధి హామీ కూలీల కోసం పవన్ కళ్యాణ్ శుభవార్తలు కేంద్రానికి ఉపాధి హామీ కూలీల కోసం పంపిన ప్రతిపాదనలకు ఆమోదం లభించిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన మేరకు 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గానూ లేబర్ బడ్జెట్ ను 21.50 కోట్ల పనిదినాలకు పెంచడానికి కేంద్రం అంగీకరించిందన్నారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు మంజూరు చేసిన కేంద్రం ఇక తాజాగా మరో శుభవార్త చెప్పారు పవన్ కళ్యాణ్. తన విజ్ఞప్తి మేరకు కేంద్రం ఇప్పటి వరకు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 2024-25లో మదర్ శాంక్షన్ కింద కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధి హామీ వేతనాల చెల్లింపుల నిమిత్తం 21.50 కోట్ల పనిదినాలకుగానూ రూ.5743.90కోట్లను మంజూరు చేసిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఉపాధి హామీ పనులకు అదనంగా రూ.2812.98 కోట్ల మంజూరు అంతేకాదు గతంలో ఆమోదించిన 15 కోట్ల పని దినాలకు సంబంధించి వేతన నిధులు రూ.2934.80 కోట్లు మంజూరు చేసి.. విడుదల చేసిందనీ, అదనంగా ఇప్పుడు రూ.2812.98 కోట్లను మంజూరు చేస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు ఇచ్చిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు.ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2809.10 కోట్లు రోజువారీ వేతన ఎఫ్.టి.ఓ.ల అప్ లోడ్ ఆధారంగా నేరుగా వేతనదారుల ఖాతాలకు జమ అయ్యాయన్నారు. పవన్ విజ్ఞప్తితో నిదులిచ్చిన కేంద్రం. మిగిలిన మొత్తాలు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరలోనే వేతనదారుల ఖాతాలకు జమ అవుతాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. మోడీకి పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ నిధుల సత్వర విడుదలకు చేసిన విజ్ఞప్తితో కేంద్రం ఈ నిధులు విడుదల చేసింది. దీంతో ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన డబ్బులు అందటమే కాకుండా వారికి పని దినాలు కూడా పెరగనున్నాయి.

# "వారధి".. పవన్ మాత్రమేనా, మోడీని కూడా ఫిక్స్ చేసిన చంద్రబాబు!!

మొదటి పేజి తరువాయి



సీఎం చంద్రబాబు పార్టీ కార్యాలయంలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు డ్యూటీలు వేసి పార్టీ కార్యాలయంలో ప్రజ లకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఇక చంద్రబాబు బాటలో పవన్ కళ్యాణ్ కూడా జనసేన ఎమ్మెల్యేలు, మంత్రులకు షిఫ్ట్ లు వేశారు. ఇప్పుడు ఏపీ బీజేపీ వంతు వచ్చింది.

బీజేపీ వారధి కార్యక్రమం

భారతీయ జనతా పార్టీ నుండి ప్రాతినిధ్యం వహించే కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఎంపీలు ప్రతి నెల రెండురోజులు ముందస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పైన వినతులను స్వీకరించి వాటి పరిష్కారం కోసం " వారధి " కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఏపీ బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్ షెడ్యూల్ ప్రకటించారు.

బీజేపీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండే నేతల షెడ్యూల్

వారధి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం అందుబాటులో ఉండే బీజేపీ ప్రజాప్రతినిధుల షెడ్యూల్ ఇలా ఉంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రతి నెలలో మొదటి సోమవారం, మూడవ సోమవారం అందుబాటులో ఉంటారు. శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రతి నెలలో నాలుగవ సోమవారం,నాలుగవ మంగళవారం అందుబాటులో ఉంటారు . మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతి నెలలో మొదటి మంగళవారం ,మూడవ మంగళవారం అందు బాటులో ఉంటారు.

ఫిక్స్ డ్ షెడ్యూల్ వేసిన బీజేపీ

శాసన సభ్యులు సుజనా చౌదరి ప్రతి నెలలో మొదటి బుధవారం ,రెండవ బుధవారం అందుబాటులో ఉంటారు. శాసన సభ్యులు ఈశ్వర రావు ప్రతి నెలలో మూడవ బుధవారం,మూడవ గురువారం అందుబాటులో ఉంటారు. శాసన సభ్యులు కామినేని శ్రీనివాసరావు ప్రతి నెలలో మొదటి గురువారం,రెండోవ గురువారం అందుబాటులో ఉంటారు. శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు ప్రతి నెలలో నాలుగవ బుధవారం,నాలుగవ గురువారం అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు పార్టీ ఆఫీస్ లో డ్యూటీ

శాసన సభ్యులు ఆది నారాయణ రెడ్డి ప్రతి నెలలో మూడవ శుక్రవారం,మూడవ శనివారం అందుబాటులో ఉంటారు. శాసన సభ్యులు పార్థసారధి ప్రతి నెలలో నాలుగవ శుక్రవారం,నాలుగవ శనివారం అందుబాటులో ఉంటారు ఎంపీ సీఎం రమేష్ ప్రతి నెలలో మొదటి శుక్రవారం,రెండవ శుక్రవారం అందుబాటులో ఉంటారు .కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రతి నెలలో మొదటి శనివారం,రెండవ శనివారం అందుబాటులో ఉంటారు .

మోడీ చెప్పిన మార్గంలో ప్రజల కోసం వారధి

జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రతి నెలలో రెండవ సోమవారం,రెండవ మంగళవారం అందుబాటులో ఉంటారు.ప్రధాని నరేంద్ర మోడీ ఎప్పుడు చెప్పే విధంగా జనతా జనార్దన్ అంటే ప్రజలే దేవుళ్లు అనే మాటను నిజం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా వారధి నిర్వహిస్తామన్నారు లంకా దినకర్. కేంద్ర మరియు రాష్ట్ర ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ పథకాలను, ప్రజల కోసం చేసే మంచి కార్యక్రమాలను విజయవంతంగా ప్రజలకు చేరువ చేసే కార్యక్రమమే " వారధి ". అని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన, ఆ ఇద్దరిదే బాధ్యత - జగన్..!!

మొదటి పేజి తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలీసుల సమక్షం లోనే పెద్దసుబ్బా రాయుడిని చంపేశారని వెల్లడించారు. పెద్దసుబ్బారాయుడి భార్యపై కూడా దాడి చేశారని మండి పడ్డారు. నిందితులు పారిపోవడానికి పోలీసులు సహకరించారని ఆరోపించారు. నిందితుల కాల్ డేటా చూస్తే ఎవరు చేయించారో అర్థమవుతోందని, ఈ కేసులో చంద్రబాబు, లోకేశ్ లను కూడా ముద్దాయిలుగా చేర్చాలని జగన్ డిమాండ్ చేశారు. ఏజెంటుగా కూర్చున్నందుకు హత్య చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు మీటింగ్ లు పెట్టి, చంపాలని చెబుతున్నారని, హత్య చేయించిన వారిని కూడా జైల్లో పెట్టాలని అన్నారు. సీతారామాపురం గ్రామంలో అవాంఛనీయ ఘటనలు జరుగుతాయని తెలిసి కూడా ఎందుకు అదనపు బలగాలను దించలేదని ప్రశ్నించారు. ఆ తర్వాత ఎస్పై సమక్షంలోనే మారణకాండకు దిగారని, నిందితులు గ్రామం వదిలి వెళ్లిపోయేవారకు వారిని పట్టుకునేందుకు పోలీసులు ఎందుకు ప్రయత్నించలేదని నిలదీశారు. ఏపీలో రెడ్ బుక్ పాలన కొనసాగుతోందని, ఆధిపత్యం కోసం హత్యలు చేస్తున్నారని జగన్ వ్యాఖ్యానించారు. సీతారామాపురం ఘటనపై హైకోర్టుకు వెళతామని, అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళతామని స్పష్టం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్ టీడీపీ ప్రభుత్వానికి మరోసారి హెచ్చరిక చేసారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నాయని చెప్పుకొచ్చారు. హత్య చేసిన వారిని చంద్రబాబు, లోకేష్ మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని మండిపడ్డారు. టీడీపీ ఎమ్మెల్యే సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని జగన్ చెప్పుకొచ్చారు.

పరామర్శ

మాజీ సీఎం జగన్ నంద్యాల జిల్లా సీతారామపురంలో హత్యకు గురైన పార్టీ నేత సుబ్బారాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. హత్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చంద్రబాబు పాలన పైన మండిపడ్డారు. రాష్ట్రంలో పాలన మంచి చేయాలనే ఆలోచన లేని ప్రభుత్వం కనిపిస్తోందన్నారు. గత రెండున్నార నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న పాలన అరాచకం సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. మారణ హోమం కొనసాగుతోందన్నారు. మోసం చేస్తూ ప్రజలతో ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు.

చర్యలు తీసుకోవాలి

ప్రజలు ప్రశ్నించకూడదనే ఆలోచనతో భయానక వాతావరణం కల్పిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని ఒక్కటీ అమలు చేయటం లేదని ఫైర్ అయ్యారు. పిల్లలకు రూ 15 వేలు, మహిళలకు రూ 18 వేలు ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం చేసారని చెప్పుకొచ్చారు. తల్లికి వందనం పేరుతో తల్లికి పంగనామం పెట్టారన్నారు. వ్యవసాయ సీజన్ మొదలైంది. జగన్ ఉండి ఉంటే రైతు భరోసా అందేదన్నారు. రైతులను మోసం చేసారని విమర్శించారు. ఏ ఒక్కరూ ప్రశ్నించకుండా చంద్రబాబు, ఆయన కుమారుడు రెడ్ బుక్ పాలన చేస్తున్నారని ఆరోపించారు.

వారిదే బాధ్యత

గ్రామాల్లో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. పోలీసుల సమక్షంలోనే లా అండ్ ఆర్డర్ ను నాశనం చేస్తున్నారన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లుగా కూర్చున్నారని సుబ్బారాయుడు కుటుంబాన్ని టార్గెట్ చేసారన్నారు. 35-40 మంది బయట నుంచి వచ్చి రాడ్లు, తుపాకులు, కత్తులతో స్వైర విహారం చేసారని వివరించారు.

సమాచారం ఉన్నా ఫోర్స్ ను మాత్రం పంపలేదన్నారు. పోలీసుల సమక్షంలో ఘటన జరిగిందని ఆరోపించారు. ఘటనలు చేయిస్తున్న నేతల పేర్లు ఎఫ్ఐఆర్ లో ఎందుకు చేర్చటం లేదని ప్రశ్నించారు. హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేస్తామని వెల్లడించారు. ఈ గ్రామంలో పికెట్ ఏర్పాటు అయ్యేలా చేస్తామని జగన్ చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పైన ఎందుకు చర్యలు తీసుకోరని జగన్ నిలదీసారు.

## 11000 అంగన్‌వాడీల ఉద్యోగాలకు నోటిపికేషన్..

మొదటి పేజి తరువాయి

తెలంగాణలో 11000 అంగన్‌వాడీ పోస్టుల ఖాళీలను గుర్తించామన్నారు.

ఈ పోస్టులన్ని ఒకేసారిగా..

ఈ పోస్టులన్ని ఒకేసారి భర్తీ చేస్తాం అన్నారు. ఈ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ అతి త్వరలోనే విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో 35 వేల అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 15 వేల కేంద్రాల్లో నర్సరీ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని కోసం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇంగ్లీష్ బోధన, ఇతర అంశాలపై శిక్షణ ఇస్తుమన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు అర్హతలు ఇవే..

తెలంగాణలో అంగన్‌వాడీ టీచర్‌తో పాటు హెల్పర్లుగా ఉద్యోగాలకు నియమితులయ్యేవారు కనీసం ఇంటర్ ఉత్తీర్ణతై ఉండాలి. గతంలో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు కనీసం పదో తరగతి ఉత్తీర్ణత ఉండాలన్న నిబంధన ఉండేది.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు వయోపరిమితి :

ఈసారి అంగన్‌వాడీల ఉద్యోగాలకు వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. అలాగే 65 ఏళ్లు దాటిన తరువాత వారి సేవలను వినియోగించుకోకూడదు. ఖాళీల్లో 50 శాతం హెల్పర్లకు పదోన్నతులు కల్పించి భర్తీ చేయాల్సి ఉంటుంది.

అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు..

తెలంగాణలోని అంగన్‌వాడీ ఉద్యోగులు ఉద్యోగ విరమణ సమయంలో.. అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ. 1 లక్ష ఇస్తామన్నారు.ప్లే స్కూళ్లను ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాల్లోనే నిర్వహిస్తామన్నారు. తద్వారా పిల్లలు నర్సరీ పూర్తి చేసిన వెంటనే ప్రాథమిక పాఠశాలల్లో చేరతారని మంత్రి సీతక్క తెలిపారు.

## ప్రభుత్వంలో నాగబాబుకు కీలక పదవి ఖరారు..!!

మొదటి పేజి తరువాయి

తొలుత అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేస్తారని భావించినా..పొత్తులో భాగంగా ఆ సీటు బీజేపీకి కేటాయించారు. ఆ తరువాత నాగబాబుకు టీటీడీ ఛైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారం సాగింది. కానీ, పవన్ ఖండించారు. ఇప్పుడు నామినేటెడ్ పదవుల పైన కసరత్తులో భాగంగా నాగబాబుకు ఇవ్వాల్సిన పదవి పైన చంద్రబాబు -పవన్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

నాగబాబుకు ప్రాధాన్యత

నాగాబాబు తాజా ఎన్నికల్లో జనసేన విజయం కోసం కష్టపడ్డారు. పిఠాపురంలో పవన్ గెలుపు వెనుక ప్రచార కార్యక్రమాలను సమన్వయం చేసారు. అభిమానులతో సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల్లో వారి మద్దతు కూడగట్టంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. మెగా ఫ్యాన్స్ ను ఏకం చేసి వారి మద్దతు సంపాదించారు. కాపు సామాజిక వర్గాలతోనూ సమావేశాలు నిర్వహించారు. మెగా ఫ్యామిలీ నుంచి నాగబాబు మాత్రమే జనసేన విజయం కోసం పూర్తి స్థాయిలో పని చేసారు. దీంతో, నాగబాబుకు కొత్త ప్రభుత్వంలో ప్రాధాన్యత దక్కనుంది.

పదవి పై చర్చలు

నాగబాబును రాజ్యసభకు పంపాలనే ఆలోచనలో పవన్ ఉన్నారు. అయితే, రాష్ట్రం నుంచి ప్రస్తుతం రాజ్యసభ స్థానాలు ఖాళీ లేవు. 2026లో రాష్ట్రం నుంచి రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ లోగా వైసీపీ నుంచి ఎవరైనా కూటమిలోకి మారి..తమ పదవికి రాజీనామా చేస్తే నాగబాబుకు అవకాశం దక్కనుంది.దీంతో, ముందుగా ప్రభుత్వంలోనే నాగబాబుకు కీలక పదవి ఇవ్వాలని భావిస్తున్నారు. తాజాగా నామినేటెడ్ పదవుల పైన చంద్రబాబు - పవన్ సుదీర్ఘ కసరత్తు చేసారు. మూడు పార్టీలకు పదవుల పంపకాల పైన ఒక నిర్ణయానికి వచ్చారు.

మెగా బ్రదర్ కు పదవి

నాగబాబుకు ఫిలిం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవకాశం దక్కనున్నట్లు సమాచారం. ఎస్వీబీసీ ఛైర్మన్ పదవి ఇవ్వటం పైనా చర్చ జరిగినా..ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఖరారయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. సినీ రంగం..ఇటు ప్రభుత్వంలో సత్సంబంధాలు ఉన్న వ్యక్తిగా నాగబాబుకు ఈ పదవి ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఏపీలో సినీ పరిశ్రమను విస్తరించేలా బాధ్యతలు తీసుకోవాలని పవన్ భావిస్తున్నారు. అందులో భాగంగానే నాగబాబుకు ఈ పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. నాగబాబుకు దక్కే పదవి పైన అధికారికంగా నిర్ణయం వెల్లడి కావాల్సి ఉంది.

## పెండింగ్ నిధులు విడుదల చేయండి.. కేంద్రమంత్రులకు నాదెండ్ల విజ్ఞప్తి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలంటూ మంత్రి నాదెండ్ల మనోహర్ కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని గుర్తుచేస్తూ రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. ఈమేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, హర్దీప్ సింగ్ పూరిని కలిశారు. కందిపప్పు కొరతతో ఇబ్బంది పడుతున్నామని, వెంటనే లక్ష మెట్రిక్ టన్నుల కందిపప్పు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. దీపం కనెక్షన్ల విషయంపై సీఎం చంద్రబాబు రాసిన లేఖను కేంద్రమంత్రికి అందజేశారు. ఏపీలో ధరల స్థిరీకరణకు రూ.532 కోట్ల నిధులను, అదేవిధంగా బకాయి నిధులు రూ.1187 కోట్లను వీలైనంత త్వరగా విడుదల చేయాలని కోరారు. వీటితో పాటు ఏపీలోని పలు సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లామని, మంత్రులు సానుకూలంగా స్పందించారని చెప్పారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఏపీలోని సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. నవంబర్ నాటికి కందిపప్పు సమస్య పరిష్కరిస్తామని, రాష్ట్రంలో త్వరలో కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తామని చెప్పారన్నారు.

రేషన్ డోర్ డెలివరీపై త్వరలో నిర్ణయం: నాదెండ్ల : ఏపీలో రేషన్ డోర్ డెలివరీ అంటూ గత ప్రభుత్వం రూ.1800 కోట్లు వృథా చేసిందని మంత్రి నాదెండ్ల విమర్శించారు. రేషన్ బియ్యాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా అక్రమంగా తరలించారని ఆరోపించారు. రేషన్ డోర్ డెలివరీపై కేబినెట్‌లో చర్చిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన అందరికీ త్వరలోనే రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. రైతులకు పెండింగ్ పెట్టిన బకాయిలు రూ.1674 కోట్లను చెల్లిస్తున్నామని, ఇందులో ఇప్పటికే రూ.1000 కోట్లు రైతులకు అందజేశామని వివరించారు. మిగతా రూ. 674 కోట్లను సోమవారం చెల్లిస్తామని తెలిపారు.

కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు ఇవే.. :- కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు రూ.1187 కోట్ల విడుదల ;ఏపీలో ప్రస్తుతం ఉన్న 60 లక్షల దీపం కనెక్షన్లను పీఎమ్‌యూవై పథకం కింద వచ్చేలా మార్పిడి , రాష్ట్రంలో కందిపప్పు కొరతను తీర్చేందుకు వెంటనే లక్ష మెట్రిక్ టన్నుల నిల్వల కేటాయింపు కేంద్ర రాష్ట్ర మార్కెటింగ్ శాఖలు నిర్వహించే ప్రైస్ మానిటరింగ్ సెంటర్లను 13కు పెంచాలని వినతి ,ఉజ్వల స్కీమ్‌లో ఏపీకి జరుగుతున్న నష్టం

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన కేంద్రం.. వారికి చెల్లింపుల విషయంలో జాప్యం చేయడం

## కేజ్రీవాల్, కవితకు కూడా బెయిల్ లభిస్తుంది: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ మద్యం కేసులో ఛార్జిషీట్ దాఖలు చేశాక ఇంకా జైల్లో ఉంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ కేసులో మనీశ్ సిసోడియాకు ఇప్పటికే బెయిల్ లభించినట్లు చెప్పారు.

సుంకిశాల ప్రమాదాన్ని దాచిపెట్టారు

సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఆ ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే కేసీఆర్ ప్రభుత్వమన్నారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టును మొదలుపెట్టారని, అయితే దానిని నల్గొండ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు. నాగార్జునసాగర్‌లో డెడ్ స్టోరేజీ ఉన్నా హైదరాబాద్‌కు నీటికష్టాలు రాకూడదనే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం సుంకిశాల ఉపయోగపడుతుందన్నారు. కృష్ణానదికి నాలుగేళ్లు నీళ్లు రాకపోయినా ఈ ప్రాజెక్టు కారణంగా ఇబ్బందులు ఉండవన్నారు. అదే ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలో నీటికోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో నీటికోసం ఇబ్బందులు పడే పరిస్థితి లేదన్నారు. హైదరాబాద్‌కు 50 ఏళ్లు తాగునీటి అవసరాలకు సరిపడేలా తమ హయాంలో ప్రణాళికలు రూపొందించామన్నారు. సుంకిశాల ఘటనను ప్రభుత్వం ఎందుకు తొక్కిపెట్టిందో చెప్పాలన్నారు. ఆగస్ట్ 2న ఉదయం 6 గంటలకు సుంకిశాల ప్రమాదం జరిగితే ప్రభుత్వానికి సమాచారం లేదా? లేక విషయాన్ని దాచిపెట్టారా? అని ప్రశ్నించారు.ఒకవేళ ఈ విషయం ప్రభుత్వానికి తెలియకపోతే అది సిగ్గుచేటన్నారు. త్వరత్వరగా పనులు చేయాలని హడావిడిగా గేట్లు పెట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్వహణ లోపంతో గోడ కూలిందన్నారు. పనులు చేస్తున్న ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ఘటనపై న్యాయ విచారణకు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సుంకిశాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మున్సిపల్ శాఖను తనవద్ద పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనకు బాధ్యత వహించాలన్నారు. మేడిగడ్డలో ఏమైనా జరిగితే కేంద్రం స్పందిస్తుందని, ఇప్పుడు బీజేపీ ఏం చెబుతుందని కేటీఆర్ నిలదీశారు. మేడిగడ్డ ఘటన ఎన్నికల సమయంలో జరిగినప్పటికీ దానిని దాచిపెట్టలేదన్నారు. రిటైర్డ్ ఇంజినీర్లతో కలిసి సుంకిశాలను త్వరలో బీఆర్ఎస్ బృందం సందర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ నేతల చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుందని వ్యాఖ్యానించారు.

## వక్ఫ్ బిల్లుపై జేపీసీ ఏర్పాటు - తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు..!!

మొదటి పేజి తరువాయి

మత స్వేచ్ఛకు విఘాతంగా ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ధ్వజమెత్తాయి. దీంతో ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపాలని కేంద్రం నిర్ణయించింది. ఈ కమిటీలో తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురిని ఎంపిక చేసారు.

పార్లమెంట్ లో చర్చ :- 1995నాటి వక్ఫ్ సవరణ చట్టాన్ని సమీకృత వక్ఫ్ యాజమాన్య, సాధికారిక, సామర్థ్య అభివృద్ధి చట్టంగా మారుస్తున్నామంటూ కేంద్రం బిల్లు ప్రతిపాదించింది. ఈ బిల్లు పైన ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసాయి. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్ తోపాటు ఇండియా కూటమికి చెందిన పార్టీలన్నీ ఈ బిల్లు దేశాన్ని విభజించేలా ఉందని విమర్శించాయి. ఎన్డీయే మిత్రపక్షాలు సమర్ధించాయి. మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే కేంద్రం ఈ బిల్లును రూపొందించిందని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. ఈ బిల్లు సమాఖ్య వ్యవస్థపై దాడి చేస్తోందని దుయ్యబట్టారు.

జేపీసీ ఏర్పాటు : - ముస్లిమేతరులను వక్ఫ్ పాలకమండలిలో సభ్యులుగా చేర్చడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని ధ్వజమెత్తారు. ముస్లింలపైనే కాక క్రైస్తవులు, జైనులపై దాడులు చేయడం బీజేపీ లక్ష్యమని విమర్శించారు. ఇక మైనారిటీలే తమ ఆస్తులను నిర్వహించుకునేందుకు రాజ్యాంగంలోని 30వ అధికరణ వీలు కల్పిస్తోందని, ఈ బిల్లు ఆ అధికరణకు వ్యతిరేకమని డీఎంకే ఎంపీ కనిమొళి అన్నారు. ప్రతిపక్షాల నుంచి వస్తున్న అభ్యంతరాలతో ప్రభుత్వం జేపీసీకి అంగీకారం తెలిపింది. ఇప్పుడు సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమిస్తూ సభ్యులను ఖరారు చేసారు. కమిటీలో సభ్యులుగా :- జేపీసీలో గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, టీడీపీ యుల, మహ్మద్ జావేద్, కల్యాణ్ బెనర్జీ, జగదాంబికా పాల్, నిశికాంత్ దుబే, తేజశ్వినఎంపీ క్రిష్ణ దేవరా సూర్య, దిలీప్ సైకియా, ఏ రాజా, దిలేశ్వర్ కామత్, అర్వింద్ సావంత్, నరేశ్ మాస్కే, అరుణ్ భార్థి, ఎంఐఎం అధినేత అసద్ తో పాటుగా అపరాజితా సారంగి, సంజయ్ జైశ్వాల్, అభిజిత్ గంగోపాధ్యాయ, డీకే అరుణ, మహ్మద్ జావేద్, మౌలానా మోహిబుల్లా నద్వీ, సురేష్ గోపీనాధ్ పేర్లను ప్రకటించారు. రాజ్యసభ నుంచి పదిమందిని జేపీసీలోకి ఎంపిక చేసారు. ఈ కమిటీ బిల్లు పైన అధ్యయనం చేసి పార్లమెంట్ కు నివేదిక ఇవ్వనుంది.

## పువ్వాడి వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆవుల రవణమ్మ



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక శేష మహల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరగలదిన్నె టిడిపి నాయకురాలు ఆవుల రవణమ్మ, పామూరు మాజీ జెడ్పిటిసి మూరబోయిన హుస్సేన్ రావు యాదవ్ లు పువ్వాడి కి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు పిడుగు, వాయినేని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక శేష మహల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ లు పువ్వాడి వెంకటేశ్వర్లు కి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యారవ శ్రీనన్న ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండల టిడిపి అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు, క్రమశిక్షణకు మారుపేరైన పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక శేషమహల్ ఆవరణలో టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్, గేమ్ చేంజర్ యారవ శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదినోత్సవ కేకును కట్ చేసి పువ్వాడికి తినిపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, యారవ ప్రసాద్ రెడ్డి, గుంటుపల్లి శ్రీనివాసులు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, కావేరి రసూల్, మితికాల నారాయణ, పసుపులేటి నారాయణ, కోటపాటి రాము పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య

### శిశు మందిర్ విద్యాసంస్థలకే సాధ్యం : యారవ శ్రీనివాసులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య ను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు భావితరానికి ఆదర్శం అని టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కనిగిరి నియోజకవర్గం పామూరు లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డిజిటల్ మరియు కంప్యూటర్ తరగతి గదులను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ప్రముఖ వైద్యులు కొట్టే వెంకటేశ్వర్లు, దర్శి మస్తాన్ రావు, మితికాల నారాయణ, వరద ఓబులేసు, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మానవతా సంస్థకు విరాళం అందించిన దర్శి రాము



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు లోని మానవత సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు, ప్రజా సేవకు ఆకర్షితుడైన కనిగిరి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, పామూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు దర్శి రాము తన కుమార్తె వివాహ వేడుకల సందర్భంగా సంస్థకు 10000 విరాళం అందజేశారు. విరాళాన్ని కనిగిరి మానవత సంస్థ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్ ద్వారా అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అమరలింగేశ్వర స్వామి, చాముండేశ్వరి దేవి సన్నిధిలో బైరెడ్డి, దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : అమరావతిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరలింగేశ్వర స్వామి, బాల చాముండేశ్వరి దేవిని శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దర్శించుకున్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండి రైతుల కుటుంబాలలో ఆనందాలు వెల్లి విరియాలని వారిరువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి గోపి దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డిలకు స్వామివారి పట్టు వస్త్రం, స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలు అందజేశారు.

## ఉప సర్పంచ్ ఆదేశాలు యువ నాయకుని ఆచరణలు

### ఇరువురిని అభినందించిన గ్రామస్తులు




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : వరికుంటపాడు మండలంలోని విరువూరు ఎస్సీ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కర్ర తుమ్మ చెట్లు పెరిగిపోయి రాకపోకలకు విరువూరు గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈ తరుణంలో కాలనీకి చెందినటువంటి మాజీ సర్పంచ్ కుమారుడు యువ నాయకుడు జి.ప్రవీణ్ చొరవ తీసుకొని ఉప సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయనతో ఈ కాలనీవాసులు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. ఆయన వెంటనే స్పందించి ఆ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను తొలగించేలా చేయమని యువ నాయకులకు సూచించారు. దాంతో ఉప సర్పంచ్ సౌజన్యంతో యువ నాయకులు ప్రవీణ్ దగ్గర ఉండి కాలనీలోని అన్ని రోడ్లకు ఇరువైపుల చెట్లను తొలగించడం తో ఇబ్బందులు తొలిగాయి. గతంలో ఈ చెట్లు పెరిగినందువలన విష పురుగులు సంచారం అధికమై రాత్రి పూట రాకపోకలు సాగించాలి అంటే హడలెత్తి పోయే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి నుంచి కొంతవరకు ఉపశమనం కలిగింది. త్వరలో కాలనీలోని వారికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాను అని ఉపసర్పంచ్ తెలియజేసినట్లు యువనాయకులు ప్రవీణ్ తెలిపారు.

## పేకాట శిబిరంపై మెరుపు దాడి, పలువురు అరెస్టు..భారీగా నగదు స్వాధీనం..




మచిలీపట్నం రిపోర్టర్, (శుభోదయం న్యూస్) : గతకొన్ని రోజులగా గుట్టు చప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్న శిబిరంపై పోలీసులు మెరుపు దాడి చేసారు.. పట్టణంలోని చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ పేకాట పై మెరుపు దాడి చేసిన నగర డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్..డీఎస్పీ కి రాబడిన సమాచారం మేరకు నారాయణపురంకు చెందిన ఆర్టీసీలో ఉద్యోగ విరమణ చేసిన వెంకటేశ్వరరావు తన గృహములో పేకాట నిర్వహిస్తున్నాడనే సమాచారంతో..పేకాట నిర్వహిస్తున్న గృహముపై దాడి చేసినట్లు నగర డిఎస్పి తెలిపారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 11మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు..పేకాట ఆడుతున్నవారిలో నగరానికి చెందిన సత్య సాయిబాబు పల్లపోతు వెంకట సత్యసాయి బాబు, వేల్పూరి వెంకయ్య, పడమట వెంకట రమణ, అనుమకొండ వెంకటేశ్వరరావు, నల్లమోతు తిలక్, గమ్మిడి రవి కుమార్, బళ్ళ గంగయ్య, తూము సోమశేఖర్, కొమ్మన పురుషోత్తమరావు, బడే హనుమంతరావు, తోట సీతారామయ్య పలువురు బిగ్ షాట్స్ ఉన్నారు..వారి వద్ద నుండి 47500 రూపాయలు నగదు,09 బైకులు,11 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామని డి.ఎస్.పి అన్నారు..కాగా నారాయణపురం పేకాట ఆడుతున్నవారు డబ్బును కాయిన్స్ రూపంలో మార్చుకొని ఆట ముగిసిన తర్వాత ఆ కాయిన్స్ ను డబ్బు రూపంలో మార్చుకుంటున్నారు. ఈ పేకాటలో దొరికిన కాయిన్స్ దాదాపు 5 లక్షల రూపాయలు డబ్బుకు సమానమని తెలుస్తోంది..అయితే గత 60 రోజుల నుండి గుట్టు చప్పుడు కాకుండా కాయిన్స్ పద్ధతిలో పగలు, రాత్రి తేడా లేకుండా పేకాట నిర్వహిస్తున్నారని, కేవలం పేకాట కోసమే గృహమును క్లబ్ గా మార్చారని పేకాట నిర్వాహకులు రోజుకు పదివేల రూపాయలు బంకిని కింద అద్దె చెల్లిస్తున్నారనేది స్థానికుల ఆరోపణ..ఈదాడిలో ఆర్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమేశ్వరరావు, చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఎస్సైలు, పోలీస్ కానిస్టేబులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును తనిఖీ చేసిన కనిగిరి జడ్జి కె. భరత్ చంద్ర



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె భరత్ చంద్ర కనిగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వస తులపై వివరాలు అడిగి



తెలుసుకున్నారు. తరగతి గదులను, వంటశాలలను, పరిసరాల పరిశుభ్రతను, స్నానాల గదులను పరిశీలించారు. అనంతరం రోజువారి మెనూ ను పరిశీలించి ఈ రోజు మెనూ ప్రకారం తయారుచేసిన అల్పాహారంను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యాలయంలో రికార్డులను పరిశీలించారు. బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే అయన దృష్టికి తీసుకురావాలని వెంటనే ఉన్నత అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా కనిగిరి కోర్టులోని మండల న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించాలని బాలికలకు తెలియజేశారు.

## మాజీ మంత్రి బాలినేనిని కలిసిన దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ప్రకాశం జిల్లా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని శుక్రవారం హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరి నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను బాలినేనికి కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ వివరించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని అన్ని విషయాలో పార్టీ అండగా ఉంటుందని బాలినేని అన్నారు.

## వెలిచెలమల గ్రామంలో ఇండిగ్యాప్ పొలంబడి కార్యక్రమం...

### రైతులకు అవగాహనా కల్పిస్తున్న మండల వ్యవసాయధికారి లోకేశ్వర్ రెడ్డి...



నంబులపూలకుంట, (శుభోదయం న్యూస్) : మండలంలోని వెలిచెలమల గ్రామంలో ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయాధికారి లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఆర్.రాము అనే రైతు పొలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిక కాబడిన 30 మంది పొలంబడి రైతులతో గ్రామసభ నిర్వహించి వారికి పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించడం జరిగింది. అలాగే పొలంబడిలో పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు అయ్యినటువంటి ఎరువులు, పురుగుమందులు,నీరు,కలుపు,యాంత్రీకరణ మొదలగు యాజమాన్య పద్ధతులపై రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. పొలంబడి కార్యక్రమం 14 వారాలు కార్యక్రమం ఎలా నిర్వహించి, రైతులు పొలంబడి నుంచి ఏమి నేర్చుకుంటారు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించి ఆరోగ్యవంతమైన పంటను పండించుకొని, రైతు ఆర్థికంగా ఏ విధంగా ఎదగాలి అను విషయాలపై రైతులతో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని, అలాగే ఈ పొలంబడిలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఆచరించిన రైతులకు ఇండీ గ్యాప్ సర్టిఫికేషన్ అందించడం జరుగుతుందని. ఇది ఆయా రైతులకు మెరుగైన ధరకు విత్తనాన్ని విక్రయించుకోవడంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యు.ఎమ్.ఎస్ సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్ర సిబ్బంది స్వర్ణకుమారి,క్రిష్ణనాయక్,మరియు పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి?!

### 2020 నాటికే పొగాకు పై భారత్ బ్యాన్ విధించింది!

### ఆక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరావు వెల్లడి




టంగుటూరు, (శుభోదయం న్యూస్) : పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని 2020 నాటికే భారతదేశంలో డబ్ల్యూటీసి ఒప్పందం ప్రకారం పొగాకు పండించటం బ్యాన్ చేసిందని కానీ కరోనా కారణాలు రీత్యా ఆలస్యమైందని టంగుటూరు పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావు శుక్రవారం శుభోదయం కి ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కారణంగానే పొగాకు పంటలపై బ్యాన్ ఆలస్యమైందని ఆయన అభిప్రాయపడ్డారు.



దీనికి కేంద్ర ప్రభుత్వం "క్రాప్ డే వెర్షికేషన్ ప్రోగ్రాం"అని కేంద్రం పేరును నిర్ణయించిందని గుర్తు చేశారు. కరోనా వచ్చిన దగ్గర కరోనా క్రాప్ నియంత్రణ చేసి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి మళ్లించమని కేంద్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం కొనసాగుతున్న పొగాకు సాగుబడి విషయంలో బ్యార్నీ కి 1.9 ఎకరాల్లో 4.75 ఎకరాల్లో పొగాకు సాగుబడి చేయాలని 3,590 గా బ్యార్నీ కి అనుమతి ఇచ్చామన్నారు. తమకు పది మిలియన్ కేజీల అనుమతి ఉందని ఈ 115 రోజులకు గాను 11మినియన్ల పొగాకు అమ్మకాలు జరిగాయన్నారు. ప్రస్తుత సంవత్సర అక్టోబర్ నాటికి 45 లక్షల పొగాకు అమ్మకాలు జరగాల్సి ఉన్నాయనే అంచనాలతో ముందుకు వెళుతున్నామన్నారు. బ్లాక్ సాయిల్ అమ్మకాల్లో తమ ప్లాట్ఫామ్ నెంబర్ -24 నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. శుక్రవారం నాటికి అన్ని గ్రేడుల్లో సరాసరిగా 268/- రూపాయలుగా ఉందన్నారు. రైతులకు సూచనలు :- రైతులు ఎవరు అధిక ధరలకు బార్నీ గాని పొలాలు గాని కౌలుకు తీసుకోవద్దని అనధికారికంగా బ్యార్నీల నిర్మాణం చేపట్ట వద్దన్నారు. లైసెన్స్ ఉన్న రైతులు అనధి కారకంగా బ్యార్నీలు కడితే బోర్డు తీసుకు నే చర్యలకు బాధ్యులవుతారన్నారు. అదేవిధంగా ప్రస్తుత మార్కెట్ ముందు సీజనకు ఉండకపోవచ్చు




అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కనుక పొగాకు సాగుకు బోర్డు అనుమతి ఇచ్చే ఐదు ఎకరాల్లో రెండున్నర ఎకరాలు సాగులో పొగాకు పంటను మిగిలిన రెండున్నర ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా శ్రీనివాసరావు రైతులకు విజ్ఞప్తి చేశారు.

## శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జిపిడిపీలో కొనసాగుతున్న శిక్షణ



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరులో శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జిపిడిపి శిక్షణలో భాగంగా రెండవ రోజు శిక్షణ అనంతరం ఫీల్డ్ తనిఖీలో భాగంగా






పట్టణంలోని చెత్త నుండి సంపద కేంద్రం వద్దకు వెళ్లి పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో పి పుట్టారెడ్డి, ఈవో పి ఆర్ డి కేఎల్ శ్రీనివాసరావు, పరిపాలన అధికారి వి శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సర్పం చులు స్థానికులు పాల్గొన్నారు.

## నేడు శ్రీనివాసునికి వెండి కిరీటం అందజేయనున్న కొండేటి బ్రదర్స్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రమైన వరికుంటపాడు వద్ద నూతనంగా నిర్మించినటువంటి శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని మూలవిరాట్ కు వెండి కిరీటం చెవి దిద్దులు అందజేయనున్న ఆర్యవైశ్య ప్రముఖులు పామూరు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కొండేటి వెంకటసుబ్బయ్య ,అమ్మన్ని ల కుమారులు కొండేటి సురేష్ దంపతులు, కొండేటి రమేష్ దంపతులు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

### హెచ్చరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




విజయనగరం, స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) : విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో ప్రతీ శుక్రవారం నాడు నిర్వహించే సెరిమోనియల్ పరేడ్ కు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగస్టు 9న ముఖ్య అథిదిగా హాజరై, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్మ్డ్ రిజర్వు అధికారులు, సిబ్బంది, హెూంగార్డ్సుతో మమేకమై, వారు నిర్వహించే విధులు, బాధ్యతలపై దిశా నిర్దేశం చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ఆర్మ్డ్ రిజర్వు, సివిల్ పోలీసు సిబ్బంది మరియు పోలీసుశాఖలో భాగస్వామ్యులైన హెూంగార్డ్సు విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మిగిలిన శాఖల ఉద్యోగుల కంటే పోలీసుశాఖ ప్రత్యేకమైనదని, పోలీసు యూనిఫాంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకొని, పోలీసుశాఖ ప్రతిష్టను పెంచే విధంగా ప్రతీ పోలీసు ఉద్యోగి సత్ప్రవర్తనతో వ్యవహరించాలన్నారు. పోలీసుల కృషి ఫలితంగా జిల్లాలో నక్సలిజం పూర్తిగా సమసిపోయిందని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు ఉద్యోగులు ఎంతో సమర్ధవంతంగా పని చేస్తున్నారన్నారు. న్యాయం కోసం పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యను సహృదయంతో అర్ధం చేసుకొని, పరిష్కార మార్గాలను చూపాలన్నారు. ప్రజలకు పోలీసులు ఎప్పుడైతే మంచి సేవలను అందిస్తారో, సమాజంలో పోలీసువారి పట్ల గౌరవం మరింత పెరుగుతుందన్నారు. హెూంగార్డ్సు కూడా అనేక పోలీసు విధులను పోలీసులతో సమానంగా సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. హెూంగార్డ్సు కూడా క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. ఒక యూనిఫాం ఉద్యోగిగా ఇతరులకు పోలీసులు ఆదర్శంగా ఉండాలన్నారు. ఏ బాధ్యతలను, విధులను అప్పగించినా వాటిని ఎంతో క్రమశిక్షణ, అంకితభావంతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించి, పోలీసు శాఖకు గౌరవాన్ని మరింతగా ఇనుమంటింపజేయాలని పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ దిశా నిర్ధేశం చేసారు. ఎవరైనా విధి నిర్వహణలో అలసత్వంగా వ్యవహరించినా, క్రమశిక్షణ ఉల్లంఘించినా, వారిపై కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.అనంతరం, పోలీసు ఉద్యోగుల సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పోలీసు పరేడ్ గ్రౌండులో ఆర్మడ్ రిజర్వు పోలీసులు నిర్వహించిన సెరిమోనియల్ పరేడ్ నందు అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం.సోల్మన్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, భగవాన్, పలువురు ఆర్.ఎస్.ఐ.లు, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది, హెూంగార్డ్సు పాల్గొన్నారు.

# త్వరలోనే జన్మభూమి-2 - నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చ

## టీడీపీ పొలిట్ బ్యూరో కీలక నిర్ణయాలు



అమరావతి, స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విశేష గుర్తింపు పొందిన జన్మభూమి పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. 1995లో తొలిసారి అమలు చేసిన జన్మభూమి ఇప్పటి అవసరాలకు తగ్గట్టుగా జన్మభూమి-2 పేరిట అమలులోకి తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా పార్టీలో చర్చించి ముందుకెళ్లాలనే తీర్మానించారు. ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణపై ఆలోచన చేస్తున్నామన్న నారా లోకేశ్, త్వరలోనే దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందిస్తున్నామని అన్నారు. గుంటూరు జిల్లాలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలోని ఎన్టీఆర్ భవన్?లో పొలిట్ బ్యూరో భేటీ నిర్వహించారు. దాదాపు 3 గంటల పాటు ఈ సమావేశంలో చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలోనే జన్మభూమి-2 ప్రారంభించనున్నట్లు తెలిపిన చంద్రబాబు, ప్రవాసాంధ్రలోనూ ఉన్నతంగా స్థిరపడిన వారిని ఇందులో భాగస్వాములను చేయాలని సూచించారు.నైపుణ్య గణన దేశంలోనే తొలిసారిగా చేపట్టాలని, త్వరలోనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచనలు చేశారు. 100 రూపాలయ రుసుముతో సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల రూపాయల ప్రమాదబీమా కల్పించనున్నట్లు వెల్లడించారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా




పెట్టుకున్నందున రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు పెద్ద పీట వేస్తున్నామని వెల్లడించారు. కొన్ని నామినేటెడ్ పదవులు కొలిక్కి వచ్చాయని టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశంలో అధినేత చంద్రబాబు తెలిపారు. మొదటి దశ నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

### తెలంగాణలో పార్టీ బలోపేతంపైనా దృష్టి:

దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకు తగ్గుతోందనే అభిప్రాయం పొలిట్‌బ్యూరోలో వ్యక్తమైంది. జనాభా నిష్పత్తి తగ్గడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయని నేతలు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పార్టీ బలోపేతంపైనా దృష్టి సారించాలని నిర్ణయించారు. పార్టీని, ప్రభుత్వాన్ని అనుసంధానించేలా పొలిట్ బ్యూరోలో ప్రణాళికలు రచించారు. పార్టీ ప్రతినిధులు ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని నిర్ణయించారు. పార్టీ కోసం కష్టబడిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదనీ, ప్రాణాలకు తెగించి కష్టబడిన కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని చంద్రబాబు స్పష్టంచేశారు. అక్రమ కేసులున్న పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా పరిగణిస్తామన్నారు. రాష్ట్రంలో జలాశయాలన్నీ నిండటం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. ఇసుక జోలికి వెళ్లద్దని నేతలు మరోసారి గట్టిగానే చెప్పారు.

### ఎవరి సిఫార్సులతో పనిలేదు:

నామినేటెడ్ పదవులకు ఎవరి సిఫార్సులతో పనిలేదని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో కూటమి తరపున కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని చెప్పారు. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని అధినేత చెప్పారన్నారు. అన్ని పనులు వెంట వెంటనే అయిపోవాలని కార్యకర్తలు గాబరా పడుతున్నారని, కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు.జన్మభూమి 2 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. పోలిట్ బ్యూరోలో 55 రోజుల పాలనపై చర్చించామని ఆయన తెలిపారు. ప్రాజెక్టులు నిండటంతో, జగన్ గుండె నీరుగారుతోందని అన్నారు. నామినేటెడ్ పోస్టులు అతి త్వరలో భర్తీ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని వెల్లడించారు.ఇసుకలో అక్రమాలు సహించబోనని అధినేత మరోసారి హెచ్చరించారన్నారు. జనాభా నియంత్రణ వలన డీలిమిటేషన్?లో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందన్నారు. ఒక్క యూపీలోనే 140 పార్లమెంటు స్థానాలు వస్తే దక్షిణ భారతదేశంలో 160 మాత్రమే ఉంటాయని అన్నారు. జనాభా తగ్గడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా తగ్గిపోతాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.పార్టీని, ప్రభుత్వాన్ని అనుసంధానించేలా పొలిట్ బ్యూరోలో ప్రణాళికలు రచించామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పార్టీ ప్రతినిధులు ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని నిర్ణయించామని అన్నారు. పార్టీ కోసం కష్టబడిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వమని స్పష్టంచేశారు. ప్రాణాలకు తెగించి కష్టబడిన కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అక్రమ కేసులున్న పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా పరిగణిస్తామని తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తామని కొల్లురవీంద్ర వెల్లడించారు.

## 36 లక్షల విలువచేసే మద్యం బాటిళ్లను ధ్వంసం చేసిన పోలీసులు

### అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రవాణా చేయడం, అమ్మడం ఎక్సైజ్ ఆక్ట్ ప్రకారం నేరం

### పదేపదే ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై పి.డి-ఆక్ట్ ప్రయోగించి కఠిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు



తిరుపతి, స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్) : ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా చేయడం గానీ, అమ్మడం గాని ఏ.పీ ఎక్సైజ్ చట్టం ప్రకారం నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా శిక్షకు గురవుతారని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్. హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 సమయంలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన మద్యం బాటిళ్లను, అనుమతి లేకుండా బెల్టు షాపుల ద్వారా అమ్ముతుండగా పట్టుబడిన మద్యం బాటిళ్లను మరియు నాటుసారా ను జిల్లా పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ మెంట్ బ్యూరో అధికారులు స్థానిక బాలాజీ కాలనీ పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో శుక్రవారం నాడు ధ్వంసం చేయడం జరిగింది దాదాపు 27,568 వివిధ రకాల పరిమాణంలో ఉన్న మద్యం బాటిళ్లను (క్వార్టర్, హాఫ్, ఫుల్) రోడ్ రోలర్ సహాయంతో తొక్కించారు... ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లా మీదుగా అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పలు సందర్భాల్లో పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ అమ్ముతున్న వారిపై 300 కేసులు రిజిస్టర్ చేసి, సీజ్ చేసిన మద్యం బాటిళ్లను కూడా దాదాపు 27,568 అన్ని క్వాంటిటీల (5,017.12 లీటర్లు) బాటిళ్లను రోడ్లు రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేయడం జరిగిందని వీటి విలువ దాదాపు 36 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.అధిక సంపాదనకు ఆశపడి అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం బాటిళ్లను సరఫరా చేసి వాటిని అమ్మడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే శిక్షార్హులు కాక తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు చేయరాదని, అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో అక్రమ ధనార్జన కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ చాలామంది ముఖ్యంగా యువకులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఇటువంటి వాటికి దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన సూచించారు.పదేపదే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పీ.డీ యాక్టులు కూడా నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., అభినందిస్తూ, దాడులను మరింతగా ముమ్మరం చేసి పూర్తిస్థాయిలో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తిరుపతి జిల్లా మీదుగా రాష్ట్రం లోకి ప్రవేశించ కుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. తిరుపతి జిల్లాకు అంతర్ రాష్ట్రాలు అయినా తమిళనాడు, కర్ణాటక సరిహద్దు ఉండడంతో అక్రమంగా రవాణా చేసి డబ్బులు సంపాదించుకోవాలి అనుకునే వారు తిరుపతి జిల్లా మీదుగా సరఫరా చేస్తూ రాష్ట్రంలో అక్రమ మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారని కావున తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లాలోకి వచ్చే దారులు అన్నింటిలోనూ ఎంట్రీ పాయింట్ల వద్ద నిఘాను ముమ్మరం చేస్తూ, దాడులు నిర్వహించి పూర్తిస్థాయిలో ఈ స్మగ్లింగ్ను అరికట్టడానికి మరింతగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకట్రావు పరిపాలన, శ్రీ కులశేఖర్ శాంతిభద్రతలు, శ్రీ రాజేంద్ర సెబ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, తిరుపతి సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్, సెబ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పరవాడ వైసీపీ నేతలు





విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : శుభోదయం న్యూస్: తాడేపల్లి క్యాంప్ కార్యాలయంల ోఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు పరవాడ మండల కేంద్రమైన పెదముషిడివాడ సర్పంచ్ పల్లా నాగమణి తనయుడు కబాడీ అప్పారావు. అలాగే ఉప సర్పంచ్ నరేష్. రానున్న రోజుల్లో పార్టీ మరింత ముందుకు నడిపిస్తామని అలాగే వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ టికెట్టు ఖరారు అయినందున పోటీకి విజయవంతం చేసేలా వైయస్సార్ పార్టీ తరఫునుంచి విజయం సాధించేలా కృషి చేస్తామని హామీనిచ్చారు.

## పువ్వాడి వెంకటేశ్వర్లుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెంటా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండల టిడిపి అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు, క్రమశిక్షణకు మారుపేరైన పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక శేషమహల్ ఆవరణలో టిడిపి యువ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు మెంటా నరసింహారావు, పట్టణ టిడిపి సీనియర్ నాయకులు ఎన్ సాంబయ్య, బండ్ల నారాయణ (ఠాగూర్) ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదినోత్సవ కేకును కట్ చేసి పువ్వాడికి తినిపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మాచర్ల రెహ్మాన్, పత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, కటకం శివ, స్వయంకృషి నాయబ్ రసూల్ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సత్రశాల ఆలయ నిధుల దుర్వినియోగంపై విచారణ

రెంటచింతల(శుభోదయం న్యూస్): మండలంలోని ప్రాచీన శైవక్షేత్రం సత్రశాలలోని మల్లేశ్వర స్వామి ఆలయంలో నిధుల దుర్వినియోగం,అభిషేక మండపంలో శివలింగం తొలగింపు, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా స్ఫటిక శివలింగం ప్రతిష్ఠాపన వంటి ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ శాఖ విచారణ కమిటీని నియమించింది. రెంటచింతలకు చెందిన టీడీపీ నేత బోడపాటి రామకృష్ణ సత్రశాల ఆలయంలో చోటు చేసుకున్న అవినీతికి సంబంధించి పలు విషయాలను దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన క్రమంలో డిప్యూటీ కమిషనర్, దేవాదాయ శాఖ గుంటూరు జిల్లా కార్యాలయం నుండి వెలువడిన ఆదేశాల ప్రకారం దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి పి. సైదాబాయి ఈ మేరకు శుక్రవారం విచారణ చేపట్టారు.ఆలయంలో పనిచేసే అర్చకులకు, సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం, దర్శనం టిక్కెట్లు విక్రయం నగదులో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణల మేరకు ఆయా వ్యక్తుల నుంచి స్టేట్ మెంట్లు తీసుకుని ఆలయానికి సంబంధించిన రికార్డులను విచారణాధికారులు పరిశీలించారు.దాదాపు రూ.16 లక్షల వరకు ఆలయ ఈవో నెమలిరెడ్డి అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదుదారులు విచారణ కమిటీ దృష్టికి తీసుకు వచ్చారు.విచారణ కమిటీ సభ్యులు లీలావతి, కృష్ణారావుల ఎదుట హాజరైన వారిలో ఆలయ ఛైర్మన్ బ్రహ్మ రెడ్డి తదితరులు ఉన్నారు.

శుభోదయం

శనివారం - 10 - ఆగుష్టు - 2024

# చిలకలూరిపేట రూరల్ ఎస్ఐగా అనిల్ కుమార్



చిలకలూరిపేట, (శుభోదయం న్యూస్) : చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా జీ. అనిల్ కుమార్ సాధారణ బదిలీల్లో భాగంగా చిలకలూరిపేట రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడం జరిగిన ది. అనిల్ కుమార్ గతంలో ఐనఓలు, బండ్లమోట్టు, డీఎస్బీలో విధులు నిర్వహించారు.

# సత్రశాల ఆలయ నిధుల దుర్వినియోగంపై విచారణ



రెంటచింతల(శుభోదయం న్యూస్): మండలంలోని ప్రాచీన శైవక్షేత్రం సత్రశాలలోని మల్లేశ్వర స్వామి ఆలయంలో నిధుల దుర్వినియోగం,అభిషేక మండపంలో శివలింగం తొలగింపు, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా స్ఫటిక శివలింగం ప్రతిష్ఠాపన వంటి ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ శాఖ విచారణ కమిటీని నియమించింది. రెంటచింతలకు చెందిన టీడీపీ నేత బోడపాటి రామకృష్ణ సత్రశాల ఆలయంలో చోటు చేసుకున్న అవినీతికి సంబంధించి పలు విషయాలను దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన క్రమంలో డిప్యూటీ కమిషనర్, దేవాదాయ శాఖ గుంటూరు జిల్లా కార్యాలయం నుండి వెలువడిన ఆదేశాల ప్రకారం దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి పి. సైదాబాయి ఈ మేరకు శుక్రవారం విచారణ చేపట్టారు.ఆలయంలో పనిచేసే అర్చకులకు, సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం, దర్శనం టిక్కెట్లు విక్రయం నగదులో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణల మేరకు ఆయా వ్యక్తుల నుంచి స్టేట్ మెంట్లు తీసుకుని ఆలయానికి సంబంధించిన రికార్డులను విచారణాధికారులు పరిశీలించారు.దాదాపు రూ.16 లక్షల వరకు ఆలయ ఈవో నెమలిరెడ్డి అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదుదారులు విచారణ కమిటీ దృష్టికి తీసుకు వచ్చారు.విచారణ కమిటీ సభ్యులు లీలావతి, కృష్ణారావుల ఎదుట హాజరైన వారిలో ఆలయ ఛైర్మన్ బ్రహ్మా రెడ్డి తదితరులు ఉన్నారు.

# చలవాది ఫెర్టిలైజర్స్
## ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



మైలవరం(శుభోదయం న్యూస్ ):మైలవరం పట్టణంలో చలవాది ఫెర్టిలైజర్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణ యజమాని చలవాది మధు కి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండే ధరల్లో ఎరువులు, పురుగు మందులను సకాలంలో సరఫరా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చల్లా వారి వివాహ రిసెప్షన్ వేడుకలలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





ఇబ్రహీంపట్నం, (శుభోదయం న్యూస్ ):చల్లా వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు చల్లా ఆంజనేయులు , దుర్గ కుమారుడు నవీన్ , రోహిణి వివాహ రిసెప్షన్ ఇబ్రహీంపట్నంలో శుక్రవారం జరిగింది. ఈ వేడుకలకు హాజరైన మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతలపాటి బాల కోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సివిఆర్ కన్వెన్షన్
## హాల్ సేవలు అందరికీ అందుబాటులో ఉండాలి!



టంగుటూరు,(శుభోదయం న్యూస్ ):టంగుటూరు కొండపి రోడ్డులో నూతనంగా నిర్మించిన సివిఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమశాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలని అదేవిధంగా టంగుటూరు ప్రాంత ప్రజల ఆకాంక్షకు తగినట్లుగా సివిఆర్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సివిఆర్ నిర్వాహకులు వీర్తినేని సత్యనారాయణ బొమ్మినేని మోహన్ చంద్ మరియు స్థానిక టిడిపి నాయకులు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం కోటయ్య దామచర్ల పూర్ణచంద్రరావు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ కామని నాగ శ్రీను చిడిపోతు వెంకటేశ్వర్లు పోలినేని వెంకటేశన్ ఎస్సీ సెల్ నాయకులు బ్రహ్మానందం భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నసీమ ఉన్నత చదువులకు దోస్తీ ఫౌండేషన్ ఆర్థిక సాయం
## చదువుకు పేదరికం అడ్డు కాకూడదు మహబూబ్



ఒంగోలు, (శుభోదయం న్యూస్ ):దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ పేద విద్యార్థిని షేక్ నసీమ ఉన్నత చదువులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.వివరాల్లోకి వెళితే... ఒంగోలు సత్యానా రాయణపురం లో నివసిస్తున్న షేక్ ఆసిన్ అహ్మద్ షాహినా దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఆయన పెయింట్ పని చేసుకొని జీవనం కొనసాగి స్తున్నాడు వారి కుమార్తె నసీమ ఒంగోలు గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్లో 10వ తరగతి లో 567 మార్కులతో పాస్ అయింది. నసీమ కు ఒంగోలు ట్రిబుల్ ఐటీ కాలేజీలో సీటు వచ్చింది చదువులకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న ది బాగా చదివి సివిల్స్ లో ఉత్తీర్ణం చెందాలని పట్టుదలతో ఉంది చదువుకు పేదరికం అడ్డు కాకూడదని దోస్తీ ఫౌండేషన్ ఆ అమ్మాయి ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించారు దాతలు స్పందించి బాగా చదువుతున్న నసీమాకు ఆర్థికంగా అండగా ఉండాలని తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో పేద విద్యార్థులకు దోస్తీ ఫౌండేషన్ ఆర్థికంగా అండగా నిలిచిందని నసీమ ఉన్నత చదువులకు దోస్తీ ఫౌండేషన్ ఆర్థికంగా అండగా నిలిచిందని మంచి మార్కులతో ట్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించింది అని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎంసీ సభ్యులు మంగళగిరి నరసింహ రావు. సయ్యద్ మస్తాన్ బీ (టీచర్) నత్తల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం:(శుభోదయం న్యూస్ ):సిబ్బంది సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీవిజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 9న జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ పోలీసు సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ -పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానాకి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ని కలిసి తమ వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలు విన్నవించుకోగా, జిల్లా ఎస్పీ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. జిల్లా ఎస్పీసిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానన్నారు. తనకు వచ్చిన విన్నపాల్లో పోలీసు సిబ్బందిబదిలీలు, ప్రమోషన్స్, అనారోగ్యపరమైన సమస్యలు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యల నిలిపివేయాలని కోరుతూ వచ్చినవే ప్రధానంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ సిఐ శ్రీ ఈ. నర్సింహమూర్తి పాల్గొన్నారు.

# వన మహోత్సవ మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి
## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్ ): జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఆర్జి 3 బొగ్గు బ్లాక్ పరిధిలో నర్సరీని కలెక్టర్ సందర్శించి మొక్కల పెంపకం విధానాన్ని తనిఖీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమం కింద చేపట్టిన మొక్కల పెంపకం లక్ష్యాలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం కింద ప్రస్తుతం సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 3 పరిధిలో 147.6 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దీనికి అనుగుణంగా ఓబి వద్ద 23 హెక్టార్లు, బ్లాక్ ప్లాంటేషన్ కింద 121.6 హెక్టార్లు, అవెంజర్ ప్లాంటేషన్ కింద 3 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి ఇప్పటి వరకు 70 వేల 480 మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి పరిధిలో గ్రీనరీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, పచ్చదనం పెంపొందించడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, దీనిపై మరింత ఫోకస్ తో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్జీ 3 పరిధిలో ఇప్పటివరకు 616 హెక్టార్ల స్థలంలో దాదాపు 10 లక్షల పైగా మొక్కలు నాటడం జరిగిందని, వీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి నర్సరీ ద్వారా అవసరమైన మొక్కలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం రత్నాపూర్ గ్రామంలోని ఓపెన్ కాస్టింగ్ వద్ద మొక్కలు నాటేందుకు గుర్తించిన స్థలంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సింగరేణి అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సింగరేణి ఆర్ జి 3 జనరల్ మేనేజర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్ ): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుజిల్లాబీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ tgbestudycircle.cgg.gov.in లో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.హైద రాబాదులోని కుషాయిగూడలో ఎలీ హెూప్ టెక్నికల్ స్కిల్స్ అకా డమీ ఆధ్వర్యంలో 100 మంది అభ్యర్థులకు 90 రోజుల పాటు నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలం పూర్త యిన తర్వాత అకాడమీ వారే ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4 వేల చొప్పున భృతిని సంస్థ అందిస్తుందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 18 నుంచి 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ గా గుంటి స్వప్న




హన్మకొండ,(శుభోదయం న్యూస్ ): తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ గా హన్మకొండ జిల్లాకి చెందిన గుంటి స్వప్నను ఢిల్లీలో రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా గుంటి స్వప్నకి తెలంగాణ బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ రాష్ట్ర మహిళా కన్వీనర్ బాధ్యత పత్రాన్ని అందజేశారు.

# సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన సందర్భంగా వీరాభిమాని రక్త దానం



కరీంనగర్, శుభోదయం న్యూస్ : ఈరోజు కరీంనగర్ మహేష్ బాబు వీరాభిమాని ఎం డి పయాజ్ స్వచ్ఛందంగా రక్త దానం చేసి మహేష్ బాబు మీద అభిమానం చాటుకున్నారు. మహేష్ బాబు కొన్ని వేల మంది చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించి ఎంతో మంచి మనసు చాటుకుంటున్నారు. అందరి తో సుపరి చితులుగా వుంటూ తన పని తాను చేసుకుంటూ వెళ్లి పోయే హీరో తను తన ఫ్యామిలీ ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు వుండాలని కోరుకుంటున్నాము కరీంనగర్ లో ఓ హాస్పిటల్ లో ఒక క్రిటికల్ పరిస్థితిలో ఉన్న ఎనీమియా వ్యాధి అమ్మాయికి అత్యవసరంగా ఏ బి ప్లస్ ఫ్రెష్ బ్లడ్ అవసరం కాగా కరీంనగర్ కి చెందిన సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమాని ఫేయాజ్ వెంటనే స్పందించి రక్త దానం నిండు ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్నాడు.రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి.

# 64వ యువజన కాంగ్రెస్ దినోత్సవం
## పండ్లు పంపిణి చేసిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సంతోష్



ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్ ): పట్టణ కేంద్రంలోని శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో 64వ యువజన కాంగ్రెస్ దినోత్సవం పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంలో యూత్ కాంగ్రెస్ కీలకపాత్ర పోషించిందని, ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్, పట్టణ యూత్ అధ్యక్షుడు సిద్ధు, మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాయి బాబా గౌడ్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజార్, వెంకట్ ,సర్దార్, సుధాకర్ ,నర్సింలు, మహిపాల్,చిన్నా,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పోషకాహారం ఇవ్వండి
## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు



రాజోలి, (శుభోదయం న్యూస్ ):అతి తక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించి వారికి పోషక ఆహారం ఎక్కువగా ఇవ్వాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు చెప్పారు. రాజోలి మండల కేంద్రము లోని ఎమ్మార్సి భవనం లో రెండు రోజులుగా ఏ ఎన్ ఎం లకు, ఆశా కార్యకర్తలకు,



అంగన్వాడి టీచర్ లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషక ఆహారం ఇచ్చినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు, అలాగే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని అప్పుడే వారు ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని ఆయన చెప్పారు, అంగన్ వాడి కేంద్రము నకు వచ్చే పిల్లలకు బాలామృత్తం తో పాటుగా పౌష్టిక విలువలు కలిగిన ఆహారం ఎక్కువగా ఇవ్వాలని, ఆట పాటలు నేర్పించాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు, గర్భిణీ స్త్రీలకు కూడా టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, అంగన్ వాడి సూపర్వైజర్లు పుష్పలత, లక్ష్మి దేవి,డాక్టర్ స్వప్న ,హెల్త్ సూపర్ వైజర్స్, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కుచట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నూతన చట్టాలపై అవగాహన సదస్సు
## రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఎ. సలీం




కామారెడ్డి జిల్లా (శుభోదయం న్యూస్ ): ఉప్పల్ వాయి గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో శుక్రవారం సమాచారహక్కు చట్టం పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఎంఎ సలీం ఆధ్వర్యంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి, అధ్యక్షతన జరిగిన చట్టాల అవగాహన కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఎంఎ సలీం మాట్లాడుతూ! కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు వచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టం, భారతీయ నాగరిక సురక్ష సంహిత చట్టం,భారతీయ సాక్ష్యముల చట్టం,అదే విధంగా సమాచార హక్కుచట్టం-2005,విద్యహక్కు చట్టాలతో వివిధ చట్టాలపై విద్యార్థి నులకు,పాఠశాల అధ్యాపకులకు,సిబ్బందికి అర్థమయ్యేటట్లు వివరించి, విశ్లేషించి, క్లుప్తంగా అవగాహన కల్పించారు.ఈ చట్టాలను ఉపయోగించి ప్రయోజనం పొందాలని కుటుంబ సభ్యులతో పాటు మీచుట్టూ ఉన్న పరిసరాల ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ నూతనచట్టాల అవగాహన కార్యక్రమంలో కమిటీ జిల్లా, సలహాదారులు



మాధురి శ్రీనివాసగుప్తా, మొహమ్మద్ అబ్దుల్ లతీఫ్ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినిలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నూతనచట్టాలపై అవగాహన పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఎంఏ సలీం.కుప్రియాల్ మండలంలోని మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలు 1). భారతీయ న్యాయ సంహిత2). భారతీయ నాగరిక సురక్ష సంహిత మరియు3). భారతీయ సాక్షములచట్టం ఈ మూడు చట్టాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ / హెచ్ఎంకె రాగిణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సహచట్ పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం పాల్గొని విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ సాదిక్ అలీ మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం, విద్య హక్కుచట్టం మొదలగు చట్టాల గురించి వివరించారు.. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు మధురి శ్రీనివాసగుప్తా మొహమ్మద్ అబ్దుల్లతీఫ్ మరియు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినిలు, ఆర్. టి. ఐ. జోనల్ అధ్యక్షులు సిర్నపల్లి ప్రదీప్. అడ్వకేట్ శ్రీనివాస్. లింగమయ్య. కె రామచంద్రం. పాల్గొన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



రామగుండం,(శుభోదయం న్యూస్ ):: సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10 నుంచి 14వ తేదీ వరకు ఉత్తర తెలంగాణ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య తెలిపారు. ఈ శిక్షణా తరగతులు గోదావరిఖనిలోని సప్తగిరి కాలనీలో నిర్వహించడం జరుగుతుంది. ఈ క్లాసులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, ఉమ్మడి నిజాంబాద్ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో సిపిఎం కార్యకర్తలు క్లాసులకు హాజరవుతున్నారు. క్లాసుల జయప్రధానికి గోదావరిఖని పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులు, శ్రేయోభిలాషులు, మేధావులు తమ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలని సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ కోరుతుంది.

## తెలంగాణకి రానున్న భారీ పెట్టుబడులు

### హైదరాబాద్ కాబోయే ఫ్యూచర్ సిటీ

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





హైదరాబాద్,(శుభోదయం న్యూస్ ): ప్రఖ్యాత అడోబి సిస్టమ్స్ సీఈవో శంతను నారాయణ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తోన్న ముఖ్యమంత్రి ప్రస్తుతం కాలిఫోర్నియాలో పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. అడోబీ సీఈవోతో సమావేశంలో సీఎం తోపాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ స్థాపన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు తదితర ప్రణాళికలపై ఆసక్తి కనబర్చిన శంతను నారాయణ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావడానికి అంగీకరించారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్ఫూర్తిదాయకమైన వ్యక్తి, సిలికాన్ వ్యాలీలో అత్యంత గౌరవనీయులైన టెక్ విజనరీ శంతను నారాయణ్ ని కలవడం భావోద్వేగమైన అనుభూతి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచానికి హైదరాబాద్ అందించిన ప్రసిద్దుల్లో ఒకరు శాంతను నారాయణ అని సీఎం పేర్కొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో బీఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య?



సంగారెడ్డి జిల్లా, (శుభోదయం న్యూస్ ):యువకుడి వేధింపులు తాళలేక యువతి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దోమడుగు గ్రామానికి చెందిన తేజేశ్వని బీఫార్మసీ చదువుతోంది. తనను ప్రేమించా లంటూ అదే గ్రామానికి చెందిన యువకుడు అతని స్నేహితులతో కలిసి తరచూ విద్యార్థినినీ, ఆమె తల్లిని బెదిరింపులకు గురి చేస్తున్నారు.దీనిపై పెద్దలు జోక్యం చేసు కుని పంచాయితీ పెట్టినా వేధింపులు ఆగలేదు.. దీం తో ఏమీ తోచని పరిస్థితుల్లో ఆ యువతి తాను ఉంటున్న భవనం నాలుగు అంతస్తుల పై నుండి కిందకు దూకి ఈరోజు ఆత్మహత్య చేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు యువ తిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా.. మార్గ మధ్యంలో తేజేశ్వని మృతి చెందింది.. ఆత్మహత్యకు గ్రామంలోని గంజాయ్ బ్యాచ్ కారణమంటూ బంధువులు ఆందోళనకు దిగారు.. నిందితులను ఉరితీయాలం టూ డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ గ్రామాన బీసీ నినాదం..ఢిల్లీ కోటపై బహుజన జెండా




హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): గ్రామ గ్రామాన బీసీల నినాదాన్ని విస్తరించి..ఢిల్లీ కోటపై బహుజన జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమం అనంతరం మహేందర్ గౌడ్ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడంలేదని, ఓటు అనే ఆయుధంతో అగ్రవర్ణాలకు కొమ్ముకాసే పార్టీలకు తగిన గుణపాఠం నేర్పి..బహుజనులకు ఓట్లు వేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీని ప్రధానిని చేశామని చెబుతూ..బిజెపి పార్టీ దేశంలో ఓబీసీ అనే పదమే లేకుండా చేసేందుకు కులగణనను చేపట్టడం లేదన్నారు. కులగణనను చేపడితే..బహుజన వాదం బలపడుతుందని భావిస్తున్న బిజెపి.. బీసీలను మరింత అణగదొక్కాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం నేర్పి, పార్లమెంట్ లో పూర్తి మెజార్టీ రాకుండా చేశామన్నారు. ఇండియా కూటమికి మద్దతు తెలుపడంతో బాగా బలపడిందని, తెలంగాణలోని కామారెడ్డిలో రాహుల్ గాంధీ ప్రకటించిన బిసి డిక్లరేషన్ ను అమలు చేయాలని, రాష్ట్రంలో కులగణన చేపట్టిన తర్వాతనే స్థానిక ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలు ఓట్లు మావే-సీట్లు మావే-ఢిల్లీ మాదే అనే నినాదంతో ముందుకు పోవాలన్నారు.



## కార్మిక ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన



గోదావరి(శుభోదయం న్యూస్ ):ఈరోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కు నిరసనగా ప్లే కార్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక,సిఐటియు, ఐలూ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్కరణలను వేగవంతం చేసిందన్నారు. కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా మార్చి కార్మికుల మెడకు ఉరితాడులు వేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు, కార్పొరేట్ పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మడం కోసం బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, అదేవిధంగా ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుందని దీన్ని వ్యతిరేకించాల్సిన అవసరం అందరిపై ఉందని అన్నారు. తెలంగాణలో ఉన్నటువంటి బొగ్గుబ్లాకులను సింగరేణి సంస్థకే అప్పచెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు చట్టంలో చేసినటువంటి మార్పులు ప్రజలకు,కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని, ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్న విధానాన్ని విడనాడాలని అన్నారు. నేషనల్ మోనిటైజేషన్ పైప్ లైన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను అమ్మడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న, అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈరోజు నుంచి ఆగస్టు 14 వ తారీకు వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ వేల్పుల కుమారస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఐలు నాయకురాలు శైలజ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాగర్, మరియు ప్రజాసంఘాల నాయకులు నరసయ్య, రామాచారి, బిక్షపతి, రాజయ్య, శ్రీనివాస్, బాలకృష్ణ, గణేష్, శివ, శివకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్బుజ కాయ మీద అద్భుత నాగల పంచమి చిత్రం

### చిత్రించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ):హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతనంగా కర్బుజ కాయ మీద శివలింగం, త్రిశూలం, నాగ దేవత చిత్రాలను అత్య అద్భుతంగా చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఉదయమే భక్తి శ్రద్దలతో గుడికి వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించు కుంటారు. శ్రావణమాసం అంతా కూడ భక్తులు భగవన్నామ స్మరణలో గడుపు తారన్నారు. గత సంవత్సరం అవాలతో చిత్రించానన్నాడు.

## మోర్ల సమస్య వలన

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న సోమార్పేట్ గ్రామ ప్రజలు

### 10 లక్షలు మంజూరు చేయాలనీ కోరిన మాజీ సర్పంచ్



ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్): ఎల్లారెడ్డి శ్యాసన సభ్యులు మదన్ మోహన్ రావ్ ను సోమర్పేట గ్రామ మాజీ సర్పంచ్ కుర్మ దుర్గవ్వ పాపయ్యలు మురికి కాలువలు మరమ్మత్తులు,నూతన నిర్మాణాలకు, క్లీనింగ్ చేయడానికి 10 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరాడు. అందుకు గాను ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావ్ సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తాను అని మాట ఇవ్వడం జరిగింది. అలాగే తక్షణమే పాపయ్య గారికి మోర్లు క్లీన్ చేపియమని సోమార్పేట్ మాజీ సర్పంచ్ కుర్మ దుర్గవ్వ పాపయ్య కు చెప్పడం జరిగింది. దానికి ముందుగా పాపయ్య గారు తన స్వంత ఖర్చులతో మోర్లు క్లీన్ చేపియడం జరిగింది. ఇందుకు గాను గ్రామ ప్రజలు కుర్మ పాపయ్య కు, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ కు ధన్యవాదములు తెలుపడం జరిగింది.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వెంకటరెడ్డి సంతాప సభ

### సీనియర్ జర్నలిస్ట్ వెంకటరెడ్డి మృతికి టీజేఎఫ్ ఘన నివాళి



ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్ ):దశాబ్ద కాలంగా జర్నలిస్టుగా పనిచేసిన ఏలేటి వెంకట్ రెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శుక్రవారం టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన జర్నలిస్ట్ వెంకటరెడ్డి సంతాప సభ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా వెంకటరెడ్డి టీజేఎఫ్ యూనియన్ లో క్రియాశీలకంగా పనిచేసి యూనియన్ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివన్నారు. ఇళ్ల స్థలాలు వచ్చే సమయంలో వెంకట్ రెడ్డి మృతి చెందటం బాధాకరమన్నారు. జర్నలిస్టు వెంకటరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థికసాయం, ఇతర సాయాలు అందించేందుకు తమవంతుగా కృషి చేస్తామన్నారు. వెంకట్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు విజేత, టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, జానీ పాషా, యలమందల జగదీష్, నరేందర్, ఈశ్వరి, భారతి, కొరకొప్పుల రాంబాబు, కరీష అశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, జీవన్ రెడ్డి పానకాలరావు, రమేష్, వెంకటకృష్ణ, రోసిరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, సాయి, హుస్సేన్, వెంకటాద్రి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, యాదగిరి, కుమార్, రవి, వెంకటేష్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో ఘనంగా బిఆర్ఎస్

### మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు......



అడ్డగూడూర్ (శుభోదయం న్యూస్ ):అడ్డగూడూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,మాజీ యంపిటీసి



పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణిదుర్గయ్య, మాజీ యంపిటీసి బోద వెంకటయ్య,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,బాలెంల బాబు మహాజన్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, మాజీ సర్పంచ్ వెంపర్ల నర్సిరెడ్డి, బిఆర్ఎస్ వై పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్, డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తాళ్ళపల్లి క్రిష్ణ,మందుల కిరణ్, ఆసర్ల మహేందర్, తలపాక మహేష్,బాలెంల బాబు, బాలెంల పరుశరాములు,మార్తా రమేష్,నిర్మల వెంకటేష్, బాలెంల నరేందర్,పోన్నాల నవీన్ కుమార్,మారోజు వెంకన్న,కూతాటి గణేష్,చిగుళ్ళ వీరయ్య, ఇటికాల ఆంజనేయులు, కొలుగూరి వెంకన్న,పనుమటి సైదులు,మందుల కిరణ్,కమ్మంపాటి విఘ్ణ,బాకి చంటి,బాకి సురేష్,మందుల చిన్న కిరణ్,మందుల నర్సింహ,మందుల విజయ్,ఇరుగు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో నేషనల్ లిస్టు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



గోదావరి(శుభోదయం న్యూస్ ): ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయం ప్రారంభం.స్థానిక గోదావరిఖని పట్టణంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయాన్ని శుక్రవారం



ఉదయం ప్రారంభించారు. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు , రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మొదటగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్రంలో అతిముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతం రామగుండం నియోజకవర్గమని, ఉత్తర తెలంగాణ కు రామగుండం గుండెకాయ వంటిదని, అందుకే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయాన్ని రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని పట్టణంలో ప్రారంభించడం జరిగిందని, రాబోవు కాలంలో ఎన్సీపీ పార్టీని గ్రామగ్రామాన, వాడ వాడకు విస్తరిస్తామని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఎన్సీపీ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని " అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కు, జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర లకు, సంకె రాజేష్, కవ్వంపల్లి స్వామిలకు పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు, సయ్యద్ ముజాహిద్, గొల్లపల్లి రాజు, కోట శ్రీనివాస్, పొన్నం రజిత, మేకల రాజేశ్వరి, అర్కుటి పద్మ, నూన్ కనకలక్ష్మి, గుంటి జయలతో పాటు మహిళలు, ఎన్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత

## బెయిల్ పిటిషన్.. సోమవారం విచారణ



ఢిల్లీ: లిక్కర్ స్కాం కేసులో అరెస్టై ప్రస్తుతం తిహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ వేశారు.సోమవారం ఈ పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో కోర్టు విచారణ పట్ల ఉత్కంఠ నెలకొంది.

# ఊపిరి ఉన్నంతవరకు పేద ప్రజలకు సేవ చేస్తా

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : : ఊపిరి ఉన్నంత వరకు పేద ప్రజలకు సేవ చేస్తానని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పూల మొక్కలు నాటి దుర్గం నగేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తబిత ఆశ్రమంలోని చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. అనంతరం నగేష్-ప్రమీల దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.రామగుండం మూడో డివిజన్ జంగాలపల్లి గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సమతా ఫౌండేషన్ సభ్యుడు సమ్మయ్య అధ్యక్షతన తుర్క హన్మంతు, సతీష్, శ్రీనివాస్, రెడ్డి,గుంజి సమ్మయ్య లు కేక్ కట్ చేసి దుర్గం నగేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమతా ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్ ఈ చిన్నారుల అవసరాలను గుర్తించి తన పుట్టినరోజు సందర్భంగా తమ వంతు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడి మడుగుల మల్లన్న మాట్లాడుతూ ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే అక్కడికి చేరుకొని ఆ కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం దుర్గం నగేష్ గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు. కుల మత వర్గ బేధం లేకుండా, పేద కుటుంబాలకు, అనాథలకు ఆపదలో ఉన్న వారికి వృద్ధులకు ఆపద ఉందని తెలిస్తే చాలు వెనకముందు ఆలోచించకుండా సహాయం చేసే ఉన్నతమైన వ్యక్తి అని ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి, వారి సమతా ఫౌండేషన్ కు, వారి సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. దుర్గం నగేష్ భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పదికాలాలపాటు చల్లగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎన్టిపిసి పట్టణ నాలుగోవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నగేష్ మాట్లాడుతూ తబిత ఆశ్రమ నిర్వాహకుల సేవలు అభినందనీయమన్నారు . ఎంతో ఓపికతో చిన్నారులను ప్రేమగా చూసుకుంటున్నారని తెలిపారు .ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అనాథలకు నిరుపేదలకు, వికలాంగులకు వృద్ధులకు సహాయం అందించాలన్నారు. తన పుట్టినరోజు వేడుకలు వీరి మధ్యన జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు జరుపుకునే శుభకార్యాలను ఇలాంటి ఆశ్రమాల్లో జరుపుకొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ , సమతా ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, చిదురు వసంతరావు, మధుర వేణి మధు, దొడ్డే శ్రీనివాస వర్మ, పుట్ట సుధాకర్, కుమ్మరి యువరాజ్, గన్న మహేష్, రాకం శ్రీనివాస్, జిమ్మిడి అశోక్, చందనగిరి కుమార్, ఆత్రం హరీష్, బోర్లకుంట శివ, నేతకాని సంఘం నాయకులు సప్పిడి శ్రీనివాసరావు, కామర ప్రకాష్ , కుమ్మరి మల్లేష్, తబితాశ్రమ పిల్లలు శ్రీరాంపూర్ సమతా ఫౌండేషన్ సభ్యుడు దుర్గం వెంకటస్వామి, మమత, స్వప్న , ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

# అధికారులకు సూచించిన బోండా ఉమా



విజయవాడబ సింగ్ నగర్ రామనగర్ కాలనీ ఎక్సెల్ ప్లాంట్ అపార్ట్మెంట్ల నందు డివిజన్ సమస్యలు తెలుసుకోవడానికి, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు,టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు , బొండా ఉమామహేశ్వర రావు,సంబంధిత అధికారులతో కలిసి విచ్చేసి పరిశీలించారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన మొదలైందని, సెంట్రల్ నియోజకవర్గంలో ఏ డివిజన్ లో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పర్యటిస్తున్నప్పుడు గత వైసిపి ప్రభుత్వ కాలంలో ఆగిపోయిన సమస్యలు గుట్టలు గుట్టలుగా కనపడుతున్నాయని, సెంట్రల్ నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని స్కూల్స్ ,పార్కులు అపార్ట్మెంట్లు చుట్టుపక్కల ఖాళీ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాలు పడవేయడం ద్వారా దోమలు ప్రబలి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని తక్షణమే వాటిని శుభ్రపరచాలి అని పారిశుద్ధ్య అధికారులను ఆదేశించడం జరిగినది, అలాగే ప్రజలు కూడా చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే అపార్ట్మెంట్ వాసులకు సమస్యగా ఉన్న నీటి మోటారును తక్షణమే మార్చి కొత్తది అమర్చి నీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, అలాగే ప్రజలు అపార్ట్మెంట్లు వద్దకు బస్సు రూట్ ను కావాలని బొండా ఉమా గారికి వినతి పత్రం అందజేయగా ఉమా, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా బస్ రూట్ అమలయ్యేట్టు చూస్తానని వెల్లడించడం జరిగినది. ఈ కార్యక్రమంలో,టిడిపి రాష్ట్ర కార్యదర్శి సెంట్రల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు బంగారు నాయుడు, కార్పొరేటర్ అభ్యర్థి ఫర్విన్,జాన్ వలి,వేల్పుల రాజేష్,మరక శ్రీనివాస్ రావు, ల్యూర్డ్ రాజు,నవీన్, నాగరాజు,మహేష్,గౌసియా, గౌసియా,నవ్యశ్రీ, రత్నకుమారి,హరమ్మ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గేద మృతి



సిద్ధవటం (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన దళిత పాడి రైతు వెంకటసుబ్బయ్య ప్రతిరోజు మేత కోసం బర్రెలు తోలుకొని పోతుండగా ఎదురుగా కొన్ని బర్రెలు రావడంతో పంట పొలంలోకి బర్రె వెళ్లడంతో అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తో 60 వేల రూపాయల బర్రె మృతి చెందిందని పాడి రైతు ఆవేదన వ్యక్తం చేశారు తను గేదె ద్వారా జీవనోపాధి పొందుతున్నానని తమ కుటుంబం రోడ్డున పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం మరియు మండల అధికారులు తక్షణమే మా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన తెలియజేశారు.



# సెంట్రల్ జోన్ డిఎస్పిని కలిసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

రాజమహేంద్రవరం : (శుభోదయం న్యూస్) : సెంట్రల్ జోన్ డిఎస్పి గా బాధ్యతలు చేపట్టిన కె రమేష్ బాబును మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచెం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నగరంలోని శాంతి భద్రతల విషయమై మాట్లాడుకున్నారు.

# మూసాపేట్ సెక్టార్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ ను కలిసిన...

## టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్) : ఇటీవల మూసాపేట్ సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి భాధ్యతలు చేపట్టిన ఇంద్రసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలభోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు. అనంతరం శాంతిభద్రతల విషయంలో కటినంగా వ్యవరించాలని శాంతిభద్రతలు పరిరరక్షించడం లో భాగంగా టీపీసీసీ లేబర్ సెల్ తరపున తమవంతు సహాయ సహకారం అందిస్తామని వారికి తెలియజేసారు. మూసాపేట్, జనతానగర్, గూడ్సెడ్ రోడ్డు లో సాయంత్రం సమయంలో మహిళలు, విద్యార్థులు తమ పనులు ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో కొంతమంది పోరంబోకుల, తాగుబోతులు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. పెట్రోలింగ్ పెంచి మహిళలు,విద్యార్థినులకు కు రక్షణ ఇవ్వాల్సిందిగా వారికి సూచించారు.అనంతరం వారు స్పందిస్తూ తప్పకుండ పెట్రోలింగ్ పెంచి సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు సప్పిడి భాస్కర్, రమేష్ పాటిల్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టేక్మాల్, (శుభోదయం న్యూస్) : ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించారని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు. శుక్రవారం రోజు టేక్మాల్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ 64 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సక్రమమైన మార్గంలో నడుస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో యువతకు రాజకీయాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు.యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని సూచించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టేక్మాల్ మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య,టేక్మాల్ పట్టణ అధ్యక్షులు భక్తుల కిషోర్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు అడివయ్య, నాయకులు సాగర్, చల్ల అనిల్, తుకారం గౌడ్,లక్ష్మణ్ ప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సిద్ధు,వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చేతగిరి సంగమేశ్వర్, శ్రీకాంత్,మేడి నర్సింలు,శ్రీకాంత్,రాజు,చింటు, తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీల సంస్కృతి అపురూపం



రెంటచింతల(శుభోదయం న్యూస్): సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవనం,విలక్షణమైన ఆహార్యం, అడవి తల్లి ఒడిలో నిత్యం ఒదిగి జీవనశైలి సాగించే గిరిజన బిడ్డల సంస్కృతి అపురూపమని కన్నెగంటి హనుమంతు సేవా సంఘం అధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన రెంటచింతల లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వచ్ఛమైన మనసులు, ప్రకృతిని ప్రేమించే మనుషులు, సమాజానికి ప్రకృతి సంపద పంచడమే తప్ప ఏమీ ఆశించని గిరిజనుల జీవనశైలి, వ్యక్తిత్వం నిత్య స్ఫూర్తి అన్నారు. తమ సంస్కృతిని రెప్పలా కాపాడుకుంటూ, భవిష్యత్తుపై కోటి ఆశలు పెట్టుకుని మనుగడ సాగిస్తున్న గిరిజనుల జీవితాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థుల వేషధారణ, విలు విద్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

# ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం



తనకల్లు, (శుభోదయం న్యూస్) : శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ సిజి ప్రాజెక్ట్ లో శుక్రవారం ప్రపంచ ఆదివాసుల దినోత్సవం స్కూల్ లో ప్రిన్సిపాల్ అధ్యక్షున ఆదివాసుల దినోత్సవం భారీగా గిరిజనులు పాల్గొని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోష్ణ మేడం ఉప ప్రిన్సిపాల్ నూతనంగా ఎన్నుకోబడిన స్కూల్ కమిటీ చైర్మన్ భర్త శ్రీనివాసులు నాయక్ ఉప చైర్మన్ మీనా మండల కన్వీనర్ టి రెడ్డి శేఖర్ రెడ్డి గేమే నాయక్ తండా సర్పంచ్ భర్త మూడే ఉత్తన్నా నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల కార్యదర్శి మూడే ప్రభాకర్ నాయక బి రవీంద్రా నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ బి శ్రీనివాసులు నాయక్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రిన్స్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా బ్లడ్ క్యాంప్



తనకల్లు, (శుభోదయం న్యూస్) : సినీనటుడు ప్రిన్స్ మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు కదిరి అభిమాన సంఘం ప్రెసిడెంట్ అల్లాబాకాష్ అధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ లో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగింది.కదిరి మహేష్ బాబు అభిమానులు 25మంది బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.అలాగే రోగులకు బ్రేడ్ మరియు జ్యూస్ పంచడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథి గా కదిరి ఏరియా హాస్పిటల్ సూపరెంట్ డాక్టర్ హుస్సేన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మహేష్ బాబు అభిమానులు అల్లాబాకాశ్, షాబాజ్,ఖాలిద్,మహేష్,రమేష్,వస్తాద్,అబు,ఇర్ఫాన్,కోడి,భార్గవ,షారుక్ పాలుగున్నారు.

# నూతన రేషన్ షాపు ప్రారంభించిన తెదేపా నాయకులు



తనకల్లు, (శుభోదయం న్యూస్) : సత్య సాయి జిల్లా తనకల్లు మండలం ఉస్తినిపల్లి లో కదిరి నియో జకవర్గం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఉస్తిని పల్లి రేషన్ షాప్ కొత్త డీలర్ రెడ్డి ఖాన్ ఆధ్వర్యంలో ప్రజలకు మహాకూటమి నిత్యవసర వస్తువులు ఏదైతే ప్రకటించిందో దాని ప్రకారము ఈరోజు ప్రజలకు ఇంటి దగ్గరికి వెళ్లి బియ్యం చక్కెర, కంది బేడలు, సద్దలు ,రాగులు, జొన్నలు ప్రతి కార్డుదారులకు అందించారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని వాళ్లకు కావాల్సిన సద్దలు జొన్నలు రాగులు మహాకూటమి ప్రభుత్వం అందిస్తుంది అందుకు ప్రజలందరూ కూడా చాలా సంతోషపడుతున్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సోంపాలెం నాగభూషణం డీలర్ రెడ్డి కాల్ సీనియర్ నాయకులు హరిప్రసాద్ వెంకట్ రెడ్డి జాఫర్ హుస్సేన్ శంకర శ్రీనివాసులు దారం భాస్కర రెడ్డప్ప రామచంద్ర సుధాకర్ కార్మూరి ధనంజయ్ కృష్ణారెడ్డి మల్లికార్జునరెడ్డి రెడ్డప్ప రెడ్డి మీ రాశి వేమ నారాయణ వాల్మీకి అశోక్ ఓబులేసు రమణ రమేష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనాల తనిఖీ




మంగళగిరి (శుభోదయం న్యూస్) : మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం బైకులు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని, వాహనదారులు అతివేగంగా, త్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనం నడపడం, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనలు నడపవద్దని అలా చేసిన ఎడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, వాహనదారులకు తెలియపరుస్తూ వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ తెలిపారు.

## దిగుమతి సుంకాలను తిరిగి విధించమని

# కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ ను కోరిన...

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్



(శుభోదయం న్యూస్) : పామాయిల్ రైతుల ప్రయోజనాలు కాపాడటానికీ, పామాయిల్ రైతులకు సరియైన గిట్టుబాటు ధర లభించాలంటే ఆయిల్ ఫామ్ పై దిగుమతి సుంకాలను తిరిగి విధించటం గురించి నేడు న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్ లో వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్త్వాల్ ను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కోరారు. అందుకు సునీల్ బర్త్వాల్ సానుకూలంగా స్పందించడం జరిగింది.

# స్కూళ్లకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కీలక ఆదేశాలు



స్కూళ్లలో స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని స్కూళ్ల విద్యార్థులకు ఆగస్టు 15, రాజ్యాంగ విలువ, స్థానిక సంస్థల పాలన లాంటి అంశాలపై వ్యాస రచన, క్విజ్, డిబేట్, ఆటల పోటీలు నిర్వహించాలని పంచా యతీల సర్పంచ్లకు నిర్దేశించారు .పిల్లలకు చాక్లెట్లు అందించి పారిశుద్ధ్యంపై మహాత్మాగాంధీజీ చెప్పిన మాటలతో ప్రమాణం చేయించాలని చెప్పారు.

